పాఠకులకు,
ప్రకటనకర్తలకు,మిత్రులకు మరియు
శ్రేయోభిలాషులకు
రంగుల కేళి హోలీ
శుభాకాంక్షలు...
– మేనేజింగ్ డైరెక్టర్, రజని పగిళ్ళ




# విశాల భారతి

epaper:vishalabharati.com

తెలుగు దిన పత్రిక

శుక్రవారం, హైదరాబాద్ 14.03.2025 | 24 క్యారెట్లు 89,456.00 | కిలో వెండి 1,07,778.00 | 32 ℃ | సంపుటి:3 | సంచిక:143

www.vishalabharati.com





- అధికారులకు జేబులు నింపుతూ యథేచ్ఛగా విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రా రియల్ దందా
- సిటీకి ప్రధాన మార్గంలో అనుమతుల్లేకుండానే విక్రయాలు
- గ్రామ స్థాయి నుంచి జిల్లా పంయాతీ అధికారి వరకు అందరీకి ముడుపులు
- అధికారుల వాటాలతో జరిగే రియల్ బాగోతాలపై కలెక్టర్ దృష్టి పెట్టాలంటున్న జనాలు

# అక్రమ లే అవుట్‌లో అధికారులందరూ వాటాదారులే

..మిగతా 2 లో

# ఎవరి ట్రాప్‌లోనూ పడను

## గాంధీ కుటుంబంతో నాకెంతో సాన్నిహిత్యం



గాంధీ ఫ్యామిలీకి సీఎం రేవంత్ రెడ్డికి మధ్య గ్యాప్ పెరిగిందని.. అధిష్టానం ఆయనకు కనీసం అపాయిట్మెంట్ కూడా ఇవ్వడం లేదని ప్రతిపక్ష బీఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. ఈ క్రమంలో గాంధీ ఫ్యామిలీతో దూరం పెరిగిందన్న వార్తలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ గురువారం అక్కడ మీడియా ప్రతినిధులతో చిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధముందని.. ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. తానెవరో తెలియకుండానే పీసీసీ అధ్యక్షుడు, సీఎం పదవులకు ఎంపిక చేస్తారా? అని ప్రశ్నించారు. ఎవరి ట్రాప్‌లోనూ తాను పడనన్నారు.

- ప్రతిసారీ ఫొటోలు దిగి చూపాల్సిన పనిలేదు
- నాపై విశ్వాసం ఉండబట్టే పదవులు కట్టబెట్టారు
- రేవంత్.. చెబితే చేస్తాడు.. ఎక్కడా రాజీ పడడు
- కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో తోడుగా ఉన్నోళ్లు మాకు ముఖ్యం
- రాష్ట్ర సమస్యలపై కేంద్రంతో కిషన్‌రెడ్డి పోరాడాలి
- బీఆర్ఎస్ పైశాచికానందం పొందుతోంది
- శాసనసభలో చర్చకు కేసీఆర్ రావాలి
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఇక.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీపైన సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదు.. అసెంబ్లీలో చర్చలకు రావాలని సూచించారు. కేసీఆర్ పదేళ్లలో ఒక్క పాలసీ కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణలో నేను చేసినన్ని పాలసీలు ఎవరూ చేయలేదని.. రాష్ట్రానికి రూ.2.2 లక్షలకోట్ల పెట్టుబడులు తెచ్చామని పేర్కొన్నారు. నిరుద్యోగ రేటును 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించామన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను రాష్ట్ర మంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడంలేదని మరోసారి విమర్శించారు. నేను కేంద్రాన్ని ఆరు గ్యారంటీలకు నిధులు అడగడం లేదని.. ఆర్ఆర్ఆర్, మెట్రో, మూసీ ప్రాజెక్టులకు నిధులు అడుగుతున్నానని అన్నారు. తెలంగాణకు ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు ప్రకటించిన హామీలు అడుగుతున్నామన్నారు. మెట్రోకి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ గేమ్ ఛేంజర్ అని పేర్కొన్నారు. డీలిమిటేషన్..

..మిగతా 3 లో

# సీఎం రేవంత్‌తో బీజేపీ నేతల రహస్య భేటీలు

- ఇలాగైతే రాష్ట్రంలో అధికారంలోకి రాగలమా?
- పాత సామాన్లు మొత్తం బయటపడేయాల్సిందే
- అప్పుడే పార్టీకి మంచిరోజులొస్తాయి
- అధికారంలోకి రావాలంటే ప్రక్షాళన తప్పదు
- ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు
- హోలీకి పోలీసు ఆంక్షలపై ఫైర్
- ఇలా చేస్తే రేవంత్‌రెడ్డికీ కేసీఆర్‌కు పట్టిన గతేనని హెచ్చరిక



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేతలపైనే సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ బీజేపీకి చెందిన కొందరు సీనియర్ నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రహస్యంగా భేటీ అవుతున్నారని ఆరోపించారు. ఆ నేతలు ఇలా చేస్తే తెలంగాణలో బీజేపీ అధికారం ఎలా చేపడుతుందని ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీ అధికారం చేపట్టాలంటే పార్టీలోని పాత సామాను.. పార్టీ నుంచి బయటకు పోవాలని అన్నారు. పార్టీ అధిష్ఠానం

..మిగతా 3 లో



# డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం

..మిగతా 3 లో

- ప్రాధాన్యత తగ్గించాలనుకోవడం సరికాదు
- దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- అఖిలపక్ష సమావేశానికి డీఎంకే ప్రతినిధులు

# తమిళనాడు బడ్జెట్ నుంచి రూపాయి సింబల్ మాయం

- తమిళ 'రూ'ను చేర్చిన స్టాలిన్ సర్కార్
- తారాస్థాయికి చేరిన హిందీ వ్యతిరేక చర్యలు
- ఓ తమిళుడి సృష్టి అది.. ఎలా తొలగిస్తారు?
- స్టాలిన్ అవివేకానికి ఇది నిదర్శనం: అన్నామలై



విశాలభారతి, నేషనల్ బ్యూరో:

జాతీయ విద్యావిధానంపై తమిళనాడు, కేంద్రం మధ్య జరుగుతున్న వివాదం మరో మలుపు తిరిగింది. తాజాగా ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూపాయి సింబల్‌ను తొలగించారు. ఆ స్థానంలో తమిళనాడులో రూ అనే అర్థం వచ్చే అక్షరాన్ని చేర్చారు. దీంతో భాషల వివాదం మరింత ముదిరినట్లైంది. తమిళ

..మిగతా 3 లో



# లక్షకు చేరువలో బంగారం

- హైదరాబాద్‌లో కిలో రూ.90,500
- కిలో వెండి ధర రూ.1,08,000

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పైకెగసింది. లక్షకు చేరువగా దూసుకుపోతోంది. అంతర్జాతీయ

..మిగతా 5లో

# కాంగ్రెస్‌ది మోసాల పాలన

- ఆరు గ్యారెంటీల అమలు ఎక్కడ..?
- 6,000 ప్రభుత్వ స్కూళ్ల మూసివేతకు కుట్ర
- రుణమాఫీ రూ.49 వేల కోట్లయితే రూ.26వేల కోట్లతో సరిపెట్టారు
- పేదల ఇళ్లు కూలుస్తున్న హైడ్రా బడాబాబుల జోలికి వెళ్లడం లేదు
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదని... మోసాల పాలన అని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. పది రకాల పంటలకు బోనస్ ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి ఇప్పుడు సన్నబియ్యానికే పరిమితం చేశారని,

..మిగతా 3 లో



# జగదీశ్‌రెడ్డిపై వేటు

- శాసనసభ నుంచి సస్పెండ్
- బడ్జెట్ సమావేశాల ముగిసే వరకూ వర్తింపు
- స్పీకర్‌పై జగదీశ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు
- సభ మీ ఒక్కరిది కాదు అందరిదీ అంటూ ఆగ్రహం
- మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదను సభ ఆమోదం
- స్పీకర్ గౌరవానికి భంగం కలిగించలేదన్న జగదీశ్‌రెడ్డి
- శాసనసభలో ప్రజాస్వామ్య విలువలకు పాతరేశారన్న కేటీఆర్

నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు

*'సభ మీ ఒక్కరి సొంతం కాదు' అంటూ..*

*నిండు సభలో అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. ప్రస్తుత సమావేశాలు ముగిసేదాకా ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు!*

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా గురువారం సభలో అధికార, విపక్షాల మధ్య జరిగిన వాగ్వాదంతో అసలే ఉద్రిక్తంగా ఉన్న వాతావరణం.. జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలతో మరింత వేడెక్కింది! ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్‌కు క్షమాపణలు చెప్పాలని అధికార పార్టీ ఎమ్మెల్యేలు పట్టుపట్టారు. ఒక దశలో.. జగదీశ్‌రెడ్డిపై బహిష్కరణ వేటు వేస్తారనే ప్రచారం కూడా జరిగింది. కానీ ఆయన్ను

..మిగతా 3 లో



# 'తెలంగాణ రైజింగ్'కు కేంద్రం మద్దతుగా నిలవాలి..

- విదేశీ వ్యవహారాల శాఖ మంత్రికి సీఎం వినతి
- ఫోన్ ట్యాపింగ్ కేసుపైనా ప్రస్తావన..?

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి

..మిగతా 3 లో



# కోడి పందేల కేసులో బిగ్ ట్విస్ట్

- పోచంపల్లికి మరోసారి నోటీసులు
- నేడు విచారణకు హాజరవ్వాలని ఆదేశం

..మిగతా 3 లో








# అక్రమ లే అవుట్‌లో అధికారులందరూ వాటాదారులే

- అధికారులకు జేబులు నింపుతూ యథేచ్ఛగా విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రా రియల్ దందా
- సిటీకి ప్రధాన మార్గంలో అనుమతుల్లేకుండానే విక్రయాలు
- గ్రామ స్థాయి నుంచి జిల్లా పంయాతీ అధికారి వరకు అందరికీ ముడుపులు
- అధికారుల వాటాలతో జరిగే రియల్ బాగోతాలపై కలెక్టర్ దృష్టి పెట్టాలంటున్న జనాలు



**విశాలభారతిలో ఇక వరుస కథనాలు...**

*తిలో పాపం... తలో పిడికెడు అన్నట్లుగా మాయ మాటలు చెప్పి అక్రమ లే అవుట్ల ద్వారా కోట్లు అర్జించిన సొమ్మును పప్పు బెల్లంలా అధికారులందరికీ పంచుతూ... జనాలకు పంగనామాలు పెడుతున్న విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రా రియల్ దందాలకు కేరాఫ్‌గా నిలుస్తుంది. నిర్మాణ రంగంలో సుదీర్ఘ అనుభవం, నిజాయితీకి బ్రాండ్ అంబాసిడర్‌ను అంటూనే... జనాలను ఎలా బురిడీ కొట్టాలనే విషయంలో అరితేరిపోయింది ఆ సంస్థ. తమ అక్రమ వ్యాపారానికి అడ్డు పడకుండా ముడుపులతో అధికారులను కూడా ఆ అనధికారిక లే అవుట్‌లో వాటాదారులను చేసి... చేసిన పది మంది జేబుకు చిల్లు పెడుతోంది. అడిగినంత సొమ్ము, అడగకుండానే రాజభోగాలను అందించే ఆ సంస్థ మత్తులో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి యంత్రాంగం కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగినట్లుగా... చోద్యం చూడటంతో అమాయకులు బలైపోతున్నారు. దీంతో భవిష్యత్ అవసరాలకు రియల్ ఎస్టేట్ ఒక పెట్టుబడి మార్గం అవుతుందనుకుంటే... అక్రమార్కులకు గల్లా పెట్టె నింపే యంత్రంలా మారింది. క్షేత్రస్థాయి యంత్రాంగం అండదండలతో అక్రమ వెంచర్‌ను మూడు ప్లాట్లు, ఆరు వెంచర్లుగా ఏకంగా 200 ఎకరాల విస్తీర్ణంలో ఎలాంటి అనుమతులు లేకుండా క్రయవిక్రయాలు జరుపుతోంది.*

**విశాలభారతి, హైదరాబాద్ :**

చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ లావాదేవీలు నిర్వహిస్తున్న విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రాకు ఎలాంటి అనుమతులు లేకుండానే కాగితాలపై రంగుల ప్రపంచాన్ని చూపుతూ అమాయకులను బలిపీఠం ఎక్కిస్తోంది. ఎప్పుడో గ్రామ పంచాయతీ పరిధిలో 15 ఎకరాలను అనుమతులు తీసుకుంటే... ఇప్పుడు హెచ్ఎండీఏ అనుమతులు ఉన్నాయంటూ జనాలకు కట్టబెట్టేస్తోంది. ఇదేంటనీ అడిగితే... పక్కనే మరో 100 ఎకరాల్లో డీటీసీపీ అనుమతులతో అనుబంధ లే అవుట్ వస్తుందని బుకాయిస్తోంది. కేవలం అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నా... ఆ సంస్థకు ఇప్పటి వరకు ఎలాంటి అప్రూవల్స్ రాకున్నా, రేరా ఆమోదం లేకుండా అడ్డగోలు వ్యాపారం చేస్తున్నా అధికారుల అందే ఫలాలతో అటు వైపు కన్నెత్తి చూసే ధైర్యం కూడా చేయడం లేదు. ఇక ఎవరైనా తమకున్నా అనుమతులేంటనీ అడిగే ప్రయత్నం చేస్తే నా లే అవుట్‌లో జిల్లాలోని ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు ఉన్నతాధికారులు కూడా ఉన్నారనే సమాధానంతో నెట్టుకొచ్చే విజయ్ జేబీ ఇన్‌ఫ్రా... నిజానికి ఆ అధికారులందరికీ వాటాలిచ్చి ప్లాట్లను కట్టబెట్టిందనే ఆరోపణలు ఉన్నాయి. ఇక అనుమతి లేని వెంచర్‌లో ప్లాట్ కొనుగోలు చేసి మోసపోయామని రోడ్డెక్కె లోపు... నోరు మూయించే స్థాయిలో జబర్దస్తీ చేసే ఈ వెంచర్ నిర్వహకుల చేష్టలు అన్నిఇన్ని కావు.

1991–92 లో చేసిన వెంచర్ ముందు భాగం



### మాటల గారడీ, మాయ ప్రపంచం...

నిజానికి నిర్మాణ రంగం అంటేనే అందంగా మేకప్ చేసిన చిల్లులు పడిన అట్టా పెట్టే లాంటిది. అలాంటి వాటిని కూడా పదికాలాల పాటు పదిలమై ఉండాలంటే నిర్మాణ అనుమతులు, నాణ్యత ప్రమాణాలు అత్యంత కీలకం. అలా నిబంధనలను అనుసరించి డెవలప్ చేసిన రియల్ ఎస్టేట్ ఆస్తులే... భావి తరాలకు భరోసానిస్తాయి. కానీ వ్యాపార కాంక్షతో అవేవి పరిగణనలోకి తీసుకునే సాహసం కూడా చేయని ఈ సంస్థ గారడీ మాటలతో... అరచేతిలో మాయ ప్రపంచాన్ని రంగుల కరపత్రాలపై చూపుతూ అడ్డంగా దోచుకుంటుంది. ముఖ్యంగా నిర్మాణ అనుమతులను పర్యవేక్షించాల్సిన యంత్రాంగానికి నెలవారీ మామూళ్లతో నోరు మూయిస్తూ, కళ్ల ఉన్న అంధులుగా ఆ సంస్థ చేసేస్తోంది. దీంతో అనుమతులు, ఆక్రమణలతో సంబంధం లేకుండా గజాల చొప్పున వందల ఎకరాలను అమ్ముకుంటున్న ఆ సంస్థను తాకే ప్రయత్నం కూడా చేయరు. నిర్మాణ రంగంలో గత పదేళ్లుగా వేలాది ప్లాట్లను విక్రయిస్తున్నామని చెప్పుకుంటున్న విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రా గ్రూప్ ఇప్పటివరకు కేవలం నాలుగు ప్రాజెక్టులను మాత్రమే చేపట్టింది. ఇందులో మూడు ప్రాజెక్టులు పూర్తి కాగా, ఒకటి నిర్మాణ దశలో ఉంది. ప్రస్తుతం చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట్ గ్రామంలో డీటీసీపీ అనుమతులతో ప్రాజెక్టును డెవలప్ చేస్తున్నామని చెప్పుకుంటున్న సంస్థ... గడిచిన కొంత కాలంగా ప్రీ లాంచ్ వ్యవహారాలను గుట్టుగా నిర్వహిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా, వందలాది ఎకరాల విస్తీర్ణంలో తక్కువ ధరలో డెవలప్ చేసిన ఓపెన్ ప్లాట్ల పేరిట వందలాది ప్లాట్లను మార్కెట్లోకి విక్రయిస్తోంది. ఆధునాతన సౌలతులతో నిర్మిస్తున్నామని చెప్పుకుంటూ విల్లా ప్లాట్లను అమ్ముతున్నా... ఇప్పటివరకు విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రా గ్రూప్ టెర్రా గ్రీన్ హిల్స్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేకుండానే వందలాది ప్లాట్లను అధిక ధరలకు విక్రయిస్తోంది. ముఖ్యంగా ప్రీ లాంచ్ అమ్మకాలు అక్రమని జనాలకు తెలియకపోవడంతో... తక్కువ ధరకు వస్తుందని ఎంతో మంది పేద, మధ్యతరగతి వర్గాలు ఈ తరహా మోసాలకు పాల్పడేవారికి చిక్కుతున్నారు. అలాంటి సంస్థల్లో విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రా గ్రూప్ ముందు వరుసలో ఉంటూ గేట్ వే ఆఫ్ హైదరాబాద్ ప్రాంతంలో విజయవాడ హైవేను ఆనుకుని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బ్రాండింగ్ ను పోలినట్లుగా బురిడి కొట్టిస్తుంది. ప్రముఖ సంస్థ పేరు కనిపించడంతో జనాలు కూడా ప్రధాన సంస్థకు అనుబంధ వెంచర్‌ను అని భావించి కొనుగోలు చేసిన తర్వాత నిజం తెలుసుకుని ఆందోళన చెందుతున్నారు. ఆ కంపెనీలోని కొంత మంది సభ్యులే ఈ వెంచర్ నిర్వహకులుగా చెప్పుకుంటూ గతంలోనూ క్రయవిక్రయాలు జరిపిన విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రాపై కేసులు కూడా నమోదయ్యాయి. అయినా అక్రమ విక్రయాల విషయంలో ఏమాత్రం రాజీ పడకండా అమ్ముకుంటూ పోతుంది.

### అసలదీ డీటీసీపీనా... హెచ్ఎండీఏనా?

ప్రస్తుతం క్రయవిక్రయాలు జరుగుపుతున్న ప్రాంతం హెచ్ఎండీఏ పరిధిలోకి వస్తుంది. కానీ స్థానికంగా మాత్రం డీటీసీపీ అనుమతులు ఉన్నాయని ఆ సంస్థ బుకాయిస్తుంది. ఇదే విషయాన్ని డీటీసీపీ అనుమతులపై ఆరా తీయగా... ఇప్పటివరకు ఆ సంస్థకు ఎలాంటి అనుమతులు లేవని తేలింది. హెచ్ఎండీఏ పరిధిలో ఉందని తేలింది. కానీ గ్రామ సెక్రటరీ, మండల పంచాయతీ అధికారులు మాత్రం దీనిపై విచారణ జరుగుతుందని, ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షిస్తున్నారని, వెంచర్‌పై వస్తున్న ఆరోపణలపై తమకే లాంటి సంబంధం లేదని సున్నితం దాటవేస్తున్నారు. అసలు ఈ ప్రాజెక్టు ఏ పరిధిలోకి వస్తుంది. ఎవరూ అనుమతులిచ్చారు అనే విషయాన్ని కూడా స్థానిక అధికారులు దాచిపెడుతున్నారు. ఇక రేరా అనుమతులు ఉన్నాయని చెప్పుకుంటున్న ఈ సంస్థ... పేర్కొన్న సర్వే నెంబర్లకు టీఎస్ రేరా ఆమోదం కూడా లేదని వెల్లడైంది. కానీ అధికారులు మాత్రం ఈ విషయాలపై నోరుమెదపకుండా... అనధికారిక వెంచర్లో వాటాదారులుగా చలామణి అవుతున్నారు.

ఎలాంటి అనుమతులు లేకుండా అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న విజయ్స్ జేబీ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు అక్రమాలపై జరిగిన పరిశీలనతో వచ్చిన సమాచారం విశాలభారతి వరుస కథనాలను సిద్ధం చేస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా అంటకాగుతున్న అధికారుల వివరాలు, అనుమతుల పేరిట జరిగిన లావాదేవీలు, క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల ప్రమేయాన్ని బట్టబయలు చేసేలా వరుస కథనాలను ప్రచురించనుంది. ఇప్పటికే కొంత మంది బాధితులు ఇచ్చిన సమాచారంతో విజయ్స్ అక్రమాల చిట్టాపై కనీసం జిల్లా కలెక్టర్ అయినా స్పందించి చర్యలు తీసుకునేంత వరకు వార్తలను ప్రచురించనుంది. ఈ సంస్థ బుట్టలో పడి మోసపోయిన బాధితులు విశాలభారతి ఈమెయిల్ ద్వారా ఇచ్చే సమాచారంతో కథనాలను జనాల ముందుకు తీసుకు రానున్నాం. ఇందుకు ASHOKVBNEWS@GMAIL.COM ను ద్వారా అమాయకులకు అండగా నిలవనుంది.

### కళ్లు ఉన్న చూడలేని అధికార యంత్రాంగం...

తమ ప్రాజెక్టుకు రేరా అనుమతులు, డీటీసీపీ, హెచ్ఎండీఏ అనుమతులు ఉన్నాయంటూ ఈ సంస్థ చేస్తున్న విక్రయాలపై కనీసం అధికారులు కన్నెత్తి చూసే ధైర్యం కూడా చేయడం లేదు. ఈ వెంచర్ విషయంపై కొంత మంది బాధితులు, స్థానికులు విశాలభారతిని ఆశ్రయించడంతో... అసలు వెంచర్ పుట్టుపూర్వాలు తెలుసుకుంటే 90లో గ్రామ పంచాయతీ అనుమతులు మాత్రమే ఉన్నాయని తేలింది. ఇదే విషయాన్ని స్థానికంగా ఉండే పంచాయతీ సెక్రటరీ ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేయగా... ఈ విషయాన్ని మండల పంచాయతీ అధికారి పర్యవేక్షిస్తున్నారని, అంతా ఆయన చేతుల్లోనే ఉందనే సమాధానంతో ముందుగా దాటవేశారు. ఈ వెంచర్‌పై మరింత లోతుగా తెలుసుకునే ప్రయత్నంలో అంటకాగుతున్న అధికారుల జాబితా బట్టబయలైంది. గ్రామ, మండల స్థాయి అధికారులు చేసే బాగోతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి జనాల సొమ్మును కాపాడాల్సిన జిల్లా పంచాయతీ అధికారులు కూడా ప్రాజెక్టు గురించి తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. కనీసం మీడియాలో, స్థానికులు చేస్తున్న ఆరోపణలను జిల్లా ఉన్నతాధికారులు దృష్టి తీసుకెళ్తే జిల్లా సీఈవో చేతిలో ఈ వ్యవహారం ఉందని చేతులు దులుపేసుకున్నారు. కింద స్థాయి అధికారుల అక్రమాలను అడ్డుకట్ట వేయాల్సిన జిల్లా అధికారులు కూడా అక్రమ లే అవుట్ విషయాన్ని పట్టించుకోకపోవడంతో అసలు ఈ వెంచర్ నిర్వహకులు చేసిన కనికట్టు బయటపడింది. అధికారుల అండదండలతోనే వెంచర్‌ను కట్టబెట్టేస్తున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండానే ప్లాట్లతో జనాలను మోసం చేస్తున్నట్లుగా వెల్లడైంది.



ప్రస్తుతం వెంచర్ మధ్య నుండి వెనుక భాగం



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
14.03.2025
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharathi.com



# ప్రజలందరి జీవితాలు రంగులమయం కావాలి

- సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలి
- రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి హోలీ శుభాకాంక్షలు



విశాలభారతి, స్టేట్‌బ్యూరో:

రంగుల పండగ హోలీని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ప్రజలందరి జీవితాల్లో హోలీ పండగ సంతోషం, సంబరమనే సప్తవర్ణాలతో నిండిన ఇంద్రధనస్సు రంగులు పులుముకోవాలని.. ప్రజలందరి జీవితాలు పాడిపంటలు, ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. హోలీ పండగ సందర్భంగా ప్రజలంతా సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ..ఎలాంటి అవాంతరాలు లేకుండా జాగ్రత్తగా హోలీ పండగను జరుపుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అంతేకాదు, హోలీ పండగ సందర్భంగా యువత వేగంగా బైకులు నడపడం, విన్యాసాలు చేయడం వంటివి చేయకుండా ఇంటివద్దే స్నేహితులు, కుటుంబసభ్యులతో ఉత్సాహంగా పండగను జరుపుకోవాలని ఆయన యువతకు సూచించారు.

# కాంగ్రెస్‌ది మోసాల పాలన

తరువాయి భాగం: కౌలురైతులకు గుర్తింపు కార్డులివ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా గురువారం ఏలేటి మాట్లాడుతూ... "రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో రుణమాఫీ లెక్క రూ.49 వేల కోట్లు అని తేలితే... సీఎం మాత్రం గాంధీభవన్‌లో రూ.42 వేల కోట్లు సరిపోతాయన్నారు. గవర్నర్ ప్రసంగంలో రూ.26 వేల కోట్లతో రుణమాఫీని పూర్తి చేశామని చెప్పించడం బాధాకరం. పేదల ఇళ్లు కూలుస్తున్న హైడ్రా బడాబాబుల జోలికి వెళ్లడం లేదు. పాతబస్తీకి వెళ్లే ధైర్యముందా? గతంలో ప్రభుత్వమే అనుమతిచ్చిన ఇళ్లను ఇప్పుడెలా కూలుస్తారు? నాడు అనుమతులిచ్చిన అధికారులపై కేసులు పెట్టాలని హైకోర్టు ఆదేశించినా అమలు చేయడంలేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మాసిటీని రద్దు చేయాలన్న రేవంత్‌రెడ్డి... సీఎం అయ్యాక దాన్నే ఫ్యూచర్ సిటీ చేయడం వెనక మతలబేంటో చెప్పాలి. ముచ్చర్లలో రద్దన్న ఫార్మాసిటీ... కొడంగల్‌లో ఫార్మా క్లస్టర్‌గా ఎలా అయింది? ఏదులాపురంను ఆదిలాబాద్‌గానే, ఇందూరును నిజామాబాద్‌గానే కొనసాగిస్తూ తెలంగాణలో సాంస్కృతిక పునరుజ్జీవం ఎలా సాధ్యమవుతుందో చెప్పాలి. రాష్ట్రంలో 6,000 ప్రభుత్వ పాఠశాలలను మూసేసే ప్రయత్నం జరుగుతోందనే విషయమై సీఎం వివరణ ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు.

# ఎవరి ట్రాప్‌లోనూ పడను

తరువాయి భాగం

లిమిటేషన్ ఫర్ సౌత్ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటిపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. ఆయా అంశాలు సాధించుకురావాలనే ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు.
కేంద్రం చేయబోయేది నియోజకవర్గాల మదింపు కాదు... దక్షిణాది రాష్ట్రాల రాజకీయ శక్తి కుదింపు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. డీలిమిటేషన్ దక్షిణాది ప్రజల ప్రాథమిక హక్కులను ప్రభావితం చేస్తున్నందున దాని గురించి కేంద్ర క్యాబినెట్ లో ప్రస్తావించాల్సిన బాధ్యత రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై ఉందని అన్నారు. దక్షిణాది నుంచి కేంద్ర క్యాబినెట్ లో ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన ప్రజల హక్కులకోసం పోరాడాలని సూచించారు. "దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై కూడా ఉంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసే అఖిలపక్ష సమావేశానికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి హోదాలో కిషన్‌రెడ్డిని ఆహ్వానించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చెప్పా" అని తెలిపారు. "ఉత్తరాదికంటే కేంద్రానికి ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాం. జాతికి పెద్ద ఎత్తున సేవలందిస్తున్నాం. దక్షిణాది ప్రజలు బీజేపీ ఎదగడానికి అవకాశం కల్పించడంలేదన్న దుర్బుద్ధితో ఆ పార్టీ వారిపై డీలిమిటేషన్ పేరుతో కక్ష సాధించాలని నిర్ణయించుకొంది. దక్షిణాది అవకాశాలను పరిమితం చేసే ఆ చర్యలను మేం అంగీకరించం" అని స్పష్టం చేశారు.
బీజేపీ, కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాదిపై పన్నుతున్న కుట్రను తిప్పికొట్టడానికి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నైలో ఈ నెల 22న నిర్వహిస్తున్న అఖిలపక్ష సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రిగా నన్ను ఆహ్వానించారు. కాంగ్రెస్ నాయకత్వం అనుమతితో హాజరై దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న నష్టాన్ని చర్చించి మేం కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేస్తాం. అంతకంటే ముందే తెలంగాణలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలనుకుంటున్నాం. స్టాలిన్ నిర్వహిస్తున్న సమావేశానికి పార్టీలకు అతీతంగా దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అందరూ రావాలి. ఇది ఒక్కరోజు కోసం నిర్వహిస్తున్న సమావేశం కాదు. 2029 ఎన్నికల్లోపు జరగబోయే అన్ని పరిణామాలనూ ఎదుర్కోవడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను ఇందులో నిర్ణయిస్తాం. కేంద్ర ప్రభుత్వం, భాజపా చర్యలకు వ్యతిరేకంగా కార్యాచరణ రూపొందించడమే ఈ సమావేశం ముఖ్య ఎజెండా అన్నది నా ఉద్దేశం" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందులో మీరేమైనా కీలకపాత్ర పోషిస్తారా అన్న విలేకరుల ప్రశ్నకు బదులిస్తూ... "ఇప్పటికే స్టాలిన్ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఆయన చర్యలను ప్రోత్సహిస్తూ భవిష్యత్తు కార్యాచరణ చేపట్టడమే మా ప్రధాన ఉద్దేశం" అని అన్నారు.

# సీఎం రేవంత్‌తో బీజేపీ నేతల రహస్య భేటీలు

మొదటిపేజీ తరువాయి

ఈ అంశంపై దృష్టి పెట్టాలని కోరారు. ఇది 'నా పార్టీ', 'నా అయ్య పార్టీ' అని అనే వాళ్లు తెలంగాణ బీజేపీలో చాలా మంది ఉన్నారని రాజాసింగ్ పేర్కొన్నారు. అలాంటి వారిని రిటైర్ చేస్తేనే బీజేపీకి మంచి రోజులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఇది తన ఒక్కడి కోరిక మాత్రమే కాదని, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం కూడా ఇదేనని తెలిపారు.

**గతంలో రెడ్డి నేతలపై ఫైర్**

గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి బీజేపీలోని కొందరు సీనియర్ నేతలను విమర్శిస్తూ లేఖ విడుదల చేయడం సంచలనంగా మారింది. అధికారంలో ఉన్న వారితో సంబంధాలు నెరుపుతూ లాభపడుతున్న నేతలు ఎవరా..? అని పార్టీలో చర్చ మొదలైంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్న వారి వివరాలు తనకు తెలుసని.. వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్నా రాజాసింగ్.

**హోలీ ఆంక్షలపై ఆగ్రహం..**

కాంగ్రెస్ హిందూ వ్యతిరేక పార్టీ అని బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ తెలిపారు. హిందువులతో పెట్టుకుంటే కేసీఆర్ కు ఏమైందో రేవంత్ రెడ్డికి అదే అవుతుంది.. రేవంత్ 9వ నిజామ్ అని మండిపడ్డారు. హిందూ పండుగలు ఎలా జరుపుకోవాలో మీరు చెబుతారా అని ప్రశ్నించారు. 12 గంటల వరకే చేసుకోవాలి.. గుమి కూడొద్దని పోలీసులు చెబుతున్నారు.. రంజాన్ సందర్భంగా రాత్రి నుంచి ఉదయం వరకు ఎంత న్యూ సెన్స్ అవుతుందో కనిపించడం లేదా.. సౌండ్ పొల్యూషన్ అని మాపై కేసులు పెట్టారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టులో కూర్చొంటున్నాం.. సౌండ్ పొల్యూషన్ పైన ఒక్క మజీద్ అధికారి పైనా కేసులు పెట్టారా అని అడిగారు. హోలీ పండుగ ఉంది.. ముస్లింలు ఇంట్లోనే నమాజ్ చేసుకోవాలని చెబితే బాగుంటుంది.. తెలంగాణ హిందువులారా ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ ల్లో మన పండుగలు ఎంత ఘనంగా జరుగుతున్నాయో చూడండి అని రాజాసింగ్ పేర్కొన్నారు.

# జగదీశ్‌రెడ్డిపై వేటు



తరువాయి భాగం

సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. తదుపరి చర్యలపై చర్చించేందుకు ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేయాలని సభ నిర్ణయించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అసెంబ్లీలో తొలి సస్పెన్షన్ ఇదే. గురువారం సభ ప్రారంభం కాగానే విప్ ఆది శ్రీనివాస్.. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమర్థించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా ఛిన్నాభిన్నం చేసిందని.. పదేళ్ల విధ్వంసాలతో గాయపడ్డ తెలంగాణ ఇప్పుడు కోలుకుంటోందని ఆది శ్రీనివాస్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. 'కమీషన్ ఫర్ ఫోర్ మెంబర్స్' అంటూ.. కేసీఆర్, కేటీఆర్ కవిత, హరీశ్ పేర్లను పరోక్షంగా ప్రస్తావించి, విమర్శించారు. 'గవర్నర్ ప్రసంగం కూడా వినలేని ప్రతిపక్షం అవసరమా?' అని ప్రజలు అనుకుంటున్నారని వేముల వీరేశం మండిపడ్డారు. వారి తర్వాత.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మాట్లాడారు. గవర్నర్ ప్రసంగంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఆయన ప్రసంగాన్ని తాము విన్నామని, ఇంటికి పుస్తకాలు కూడా తీసుకెళ్లి చదివామని.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, చాట్ జీపీటీ వినియోగించి ప్రసంగం తయారు చేసినట్లుందని వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. గవర్నర్ ప్రసంగం 'డ్రై'గా, విజన్ లేకుండా ఉందని.. దాన్ని మనసుపెట్టి తయారు చేయలేదని.. మనసు కవి ఆత్రేయ బతికుంటే ఈ ప్రసంగం చూసి, ఆత్మహత్య చేసుకునేవారని విమర్శించారు. 'సభలో ఉండమంటే ఉంటాం... పొమ్మంటే పోతాం' అని ఆగ్రహంగా అన్నారు. ఆయన వ్యాఖ్యలపై శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందించారు. "గతంలో మంత్రిగా పనిచేశారు. అనుభవం ఉన్న వ్యక్తి మీరు. స్పీకర్‌ను బెదిరించే ధోరణి వద్దు. ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోండి" అని సూచించారు. దీనికి జగదీశ్ రెడ్డి.. "మేమా?" అని ప్రశ్నించగా.. "మీరే" అన్నారు స్పీకర్. సహనంతో మాట్లాడి, సభా సంప్రదాయాలను కాపాడాలని సూచించారు. దీనికి జగదీశ్ రెడ్డి.. తాను ఏ సభా సాంప్రదాయానికి విరుద్ధంగా మాట్లాడానో చెప్పాలన్నారు. అందుకు స్పీకర్.. "నన్ను ప్రశ్నించడమే సభా సాంప్రదాయాలకు విరుద్ధం" అని స్పష్టం చేశారు. "అసలే కాదు.. అసలే కాదు" అని జగదీశ్ రెడ్డి అనడంతో.. తనను ప్రశ్నించడమే సభాసంప్రదాయాలకు విరుద్ధమని స్పీకర్ మరోమారు తేల్చిచెప్పారు. అప్పుడు జగదీశ్‌రెడ్డి.. "ఈ సభ మన అందరిదీ, ఈ సభపై మనందరికీ సమాన హక్కులున్నాయి. మా అందరి తరపునే మీరు పెద్దమనిషిగా అక్కడ కూర్చున్నారు తప్ప.. ఈ సభ మీ సొంతం కాదు" అని వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.

**జగదీశ్ రెడ్డి మాటల్లో ఏ తప్పూ లేదు: హరీశ్ రావు**

జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా.. ఆయన మాటల్లో ఏ తప్పూ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సభలో అందరు సభ్యులకూ సమాన హక్కు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అయితే.. జగదీశ్ రెడ్డి క్షమాపణ చెప్పి తీరాల్సిందేనని కాంగ్రెస్ సభ్యులు నినాదాలు ప్రారంభించారు. ఆ సమయంలో.. మాట్లాడేందుకు జగదీశ్‌రెడ్డికి స్పీకర్ అవకాశమిచ్చారు. అప్పుడు ఆయన.. కాంగ్రెస్ సభ్యుల నిరసన గురించి ప్రస్తావించి, సభను ఆర్డర్‌లో పెట్టాలని, అందరూ కూర్చుంటేనే తాను మాట్లాడతానని అన్నారు. సభాసంప్రదాయాలేంటో, స్పీకర్ హక్కులేమిటో, సభ్యుల హక్కులేమిటో తేలాలని వ్యాఖ్యానించారు.

# డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కొత్తగా నిర్వహించబోయే జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) చేపడితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యాన్ని తగ్గించాలనుకోవడం దారుణమని విమర్శించారు.
ఈ అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో ఈ నెల 22న చెన్నైలో నిర్వహించే సమావేశానికి హాజరై బీఆర్ఎస్‌తో పాటు తెలంగాణ వాదనను వినిపిస్తామని తెలిపారు. తమిళ నాడు పురపాలక శాఖ మంత్రి కె.ఎన్.నెహ్రూ, రాజ్యసభ ఎంపీ ఎన్.ఆర్.ఎలాంగో బృందంతో తెలంగాణ భవన్‌లో కేటీఆర్ గురువారం సాయంత్రం సమావేశమయ్యా రు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న సమావేశానికి రావాల్సిందిగా డీఎంకే బృందం బీఆర్ఎస్ పార్టీకి ఆహ్వానం అందజేసింది.
ఈ సందర్భంగా ఇరుపక్షాలు మీడియాతో మాట్లాడాయి. 'డీ లిమిటేషన్ మీద దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాల్సిన సందర్భం ఇది. తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ సమష్టిగా పోరాడితేనే దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరుగుతుంది. 1970-80 దశకంలో కుటుంబ నియంత్రణ సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంట్ స్థానాల సంఖ్యను కొత్తగా చేసే జనగణన ఆధారంగా నిర్ణయిస్తామని కేంద్రం చెప్పడం అన్యాయం.ఇదే జరిగితే పార్లమెంట్ లో ఈ రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుంది. స్టాలిన్ ఏర్పాటు చేస్తున్న అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్ తరపున హాజరుకావాలని పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశించారు. 22న చెన్నైలో జరిగే సమావేశానికి హాజరై బీఆర్ఎస్‌తోపాటు తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తాం'అని కేటీఆర్ తెలిపారు. ఈ సమావేశంలో అన్ని పార్టీలతో చర్చించి ఉమ్మడి కార్యాచరణను ప్రకటిస్తామని డీఎంకే నేతలు ప్రకటించారు. అంతకుముందు డీఎంకే నేతలను కేటీఆర్ సత్కరించారు.



# తమిళనాడు బడ్జెట్ నుంచి రూపాయి సింబల్ మాయం

సంఘాలు ఈ నిర్ణయాన్ని స్వాగతించాయి. మాతృభాషను కాపాడుకొనేందుకు తీసుకొన్న చర్యగా అభివర్ణించాయి. కాగా మరికొందరు మాత్రం జాతీయ చిహ్నాన్ని తక్కువ చేసి చూపించారని మండిపడ్డారు. ముఖ్యంగా తమిళనాడులో హిందీ భాషను సబ్జెక్టుగా చేర్చడాన్ని డీఎంకే తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇప్పటికే సీఎం స్టాలిన్ దీనిపై స్పందించారు. "తమిళనాడు విద్యార్థులు మూడో భాషను నేర్చుకునేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారంటూ కొందరు మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, ఉత్తరాదిలో మూడో భాష కింద ఏ భాషను నేర్పుతున్నారో చెప్పడం లేదు. అక్కడ రెండు భాషలను మాత్రమే బోధిస్తున్నట్లయితే ఇక్కడ మాత్రం మూడు భాషలను నేర్చుకోవాల్సిన అవసరం ఏముంది?" అని ప్రశ్నించారు. విద్యార్థులు మూడు భాషలు నేర్చుకోవాలని ఎన్ఈపీ2020 సిఫార్సు చేస్తోంది. ఇందులో కచ్చితంగా రెండు భారతీయ భాషలుండాలి. ఈ ఫార్ములా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలన్నింటికీ వర్తిస్తుంది. అయితే విద్యార్థులకు నేర్పాల్సిన భాషలేమిటన్నది నిర్ణయించుకునే అధికారం రాష్ట్రాలదే. జాతీయ విద్యావిధానంలోని కీలక అంశాలను, త్రిభాషా సూత్రాన్ని అమలు చేయడానికి నిరాకరించిన కారణంగా కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) కింద అందించాల్సిన రూ.573 కోట్లను నిలిపేసింది. ఎన్ఈపీ మార్గదర్శకాలు అమలు పరిస్తేనే కేంద్రం తన వాటా నిధులు అందిస్తుందని విధాన నిబంధనలు చెబుతున్నాయి.

# 'తెలంగాణ రైజింగ్'కు కేంద్రం మద్దతుగా నిలవాలి..

తరువాయి భాగం

రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో గురువారం ఆయనను ముఖ్యమంత్రి కలిశారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్‌లో చేపట్టే కార్యక్రమాలకు తమ మంత్రిత్వ శాఖ మద్దతుగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జైశంకర్ ముఖ్యమంత్రికి తెలియజేశారు.

# కోడి పందేల కేసులో బిగ్ ట్విస్ట్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఫాంహౌస్‌లో కోడిపందేల నిర్వహణ కేసులో సైబరాబాద్ పోలీసులు భారాస ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డికి రెండోసారి నోటీసులు జారీ చేశారు. శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్ మండలం తొల్కట్టలోని ఫాంహౌస్‌లో కోడిపందేలు నిర్వహిస్తుండగా మొయినాబాద్ పోలీసులు దాడి చేసి 61 మందిని పట్టుకొని, 84 కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఫిబ్రవరి 11న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఆ ఫాంహౌస్ ఎమ్మెల్సీదని గుర్తించారు. ఆయన్ను విచారించేందుకు పోలీసులు ఫిబ్రవరి 13న నోటీసులిచ్చారు. దీనిపై ఎమ్మెల్సీ తరఫు న్యాయవాది 16న పోలీసులకు ఇచ్చిన వివరణలో.. 11 ఎకరాల విస్తీర్ణంలోని ఫాంహౌస్‌ను 2023లో వర్రా రమేశ్‌కుమార్‌రెడ్డికి లీజుకు ఇచ్చారని, ఆయన నుంచి మరో ఇద్దరికి లీజు మారిందని పేర్కొన్నారు. ఈ సమాధానంతో సంతృప్తి చెందని పోలీసులు ఎమ్మెల్సీని విచారించేందుకు గురువారం మరోసారి నోటీసులిచ్చారు. ఫాంహౌస్‌లో జూదాలు, కోడిపందేలు జరుగుతున్న విషయం ఎమ్మెల్సీకి తెలుసా లేదా అనే కోణంలో ప్రశ్నించనున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
14.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# పోలీసుల అక్రమ అరెస్టులను ఖండించండి

**నూతనకల్, విశాలభారతి:**

సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరగనున్న ధర్నా కార్యక్రమానికి ప్రభుత్వం అనుమతి రానందున సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వం వాయిదా వేసినప్పటికీ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలని అణగదొక్కడం కోసం అరెస్టులు చేస్తున్నారు. అక్రమ అరెస్టులతోని ప్రజా ఉద్యమాలని ఆపలేరని సిపిఐ ఎంఎల్, సిపిఎం నాయకులు అన్నారు.అరెస్ట్ అయిన వారిలో ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్న అశోక్ ,ఏఐకేఎంఎస్ మండల నాయకులు ముండ్లమల్లయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు బోలగాని మహేష్, తిరుమలేష్ను అరెస్టు చేశారు.




## ఓపెన్ కాస్ట్ విస్తరణలో
# భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

- భూ సేకరణ అధికారికి వినతిపత్రం అందించిన బిఆర్ఎస్ శ్రేణులు

**మణుగూరు, విశాలభారతి:**

మున్సిపాలిటీ పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో ఓపెన్ కాస్ట్ విస్తరణలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ ప్రత్యేక అధికారిణి సుమకు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) మణుగూరు సొసైటీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. గురువారం పట్టణంలోని కొమ్ముగూడెం గ్రామంలో ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా ప్రభుత్వ, సింగరేణి అధికారులు పిసా గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ గ్రామసభలో భూ నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజి, ఆర్అండ్ఆర్, శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. తిర్లాపురం, రామానుజవరం రెవెన్యూ గ్రామాల భూభాగంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ విస్తరణ చేయడం వలన గిరిజనులు, గిరిజనేతర రైతుల జీవనాధారమైన భూములను కోల్పోతున్నారని తెలిపారు. ఈ భూముల్లో రెండు పంటలు పండే వ్యవసాయ భూములు అధికంగా ఉండడంతో రైతుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. ఓసి విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్నటువంటి గిరిజన గిరిజనేతర రైతులందరికి తగిన ఉపాధి అవకాశాలు, మెరుగైన ప్యాకేజీ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, పదం శ్రీనివాస్, జావిద్ పాషా, జక్కం రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**గరిడేపల్లి, విశాలభారతి:**

ఎర్రగట్టు గ్రామానికి చెందిన రణపంగు మధు 1998 99 సంవత్సరం పొనుగోడు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివినాడు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది . విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు అతని కుటుంబాన్ని ఓదార్చి 20వేల రూపాయలను వారి అమ్మానాన్నలకు ఆర్థిక సహాయం అందించారు వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏడిపాల నాగిరెడ్డి, సజ్జల రామచంద్రారెడ్డి, చిట్యాల శ్రీను, గంగ్ర సైదిరెడ్డి అనంత్ రవి, చిన్నపంగ శ్రీను, బొలిశెట్టి సుధీర్, గోవిందు ప్రసాద్, బత్తిని మహేష్ నేలపట్ల సైదులు మల్లయ్య శ్రీను పాల్గొన్నారు.



# ఘనంగా మొల్ల మాంబ 585వ జయంతి

**చౌటుప్పల్, విశాలభారతి:**

మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షులు సిలువేరు కృష్ణ ఆధ్వర్యంలో, తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ 585 వ జయంతి కార్యక్రమం ను ఘనముగా నిర్వహించడం జరిగింది. ముందుగా అధ్యక్షులు మొల్ల మాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంగం అధ్యక్షులు మాట్లాడుతూ మొల్లమాంబ తొలి తెలుగు మహిళా కవయిత్రి, వాల్మీకి రచించిన రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన మహాకవి అని కొనియాడారు. వారి జన్మదినము ను వేడుక గా జరుపుకోవడం ఆనందించదగ్గ విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిలువేరు నరసింహ, వూషయ్య, వెంకటేశం, గాలయ్య, విజయ్ కుమార్, ముత్యాలు, సత్తయ్య, లింగస్వామి, సత్తయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలు పెద్ద మనసు

**వాజేడు, విశాలభారతి:**

మండల పరిధి పేరూరు గ్రామపంచాయతీ పరిధిలోని చిన్న గొల్లగూడెం గ్రామానికి చెందిన ఎంపీపీ ఎస్ స్కూల్లో చదువుతున్న పిల్లలు అదే గ్రామానికి చెందిన తిప్పనపల్లి శ్రీరాములు అనే వ్యక్తి గత కొద్ది రోజుల క్రితం హైదరాబాదులో బైక్ పై వెళుతుండగా ప్రమాదం జరిగి కాలు విరిగి కొన్ని రోజులగా బాధపడుతున్నాడు. అది గ్రహించిన చిన్నారులు పెద్ద మనసు చేసుకొని ఆ వ్యక్తికి నిత్య అవసర సరుకులు అందించారు. గ్రామస్తులు స్కూల్ పిల్లలను అభినందిస్తున్నారు.



# విద్యార్థులకు పెన్నులు ప్యాడ్స్ వితరణ

- కళామతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాయకురాలు దేవమని ఔదార్యం

**మణుగూరు, విశాలభారతి:**



మండల పరిధిలో గల మొండికుంట మల్లెల మడుగు గ్రామనికి చెందిన గాయకురాలు దేవామని మంచి గాయకురాలుగా తనకున్న ప్రతిభ తో, గత 15 సంవత్సరాలుగా పాటలు పాడుతూ, ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నారు. గాన కోకిల అవార్డు, నంది అవార్డు, బెస్ట్ టాలెంట్ అవార్డు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు, మరియు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ, ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ వారి చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. తనకు చదువు లేకపోయినా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పే బ్యాక్ టు ది సొసైటీ అనే విధానాన్ని భావజాలాలను అనుసరిస్తూ, తన స్తోమతకి తగ్గట్టుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తూ, కళామతల్లి ఫౌండేషన్ ఏర్పాటు చేసి తెలంగాణ ,ఆంధ్రాలో కార్యక్రమాలు చేస్తున్నారు.గురువారం నాడు మల్లెల మడుగు జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు 46 మంది విద్యార్థులకు ప్యాడ్స్,జామెంట్రీ బాక్స్లు, బ్లూ పెన్నులు అందజేశారు. ఇలానే ప్రతి సంవత్సరం కూడా పిల్లలకు అవసరమైన స్టడీ మెటీరియల్ కూడా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సింగం శ్రీధర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు



## కేటీఆర్‌కి వినతి పత్రం
# అందించిన దళిత బంధు లబ్ధిదారులు

**నూతనకల్, విశాలభారతి:**

రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత దళిత బంధు లబ్ధిదారులకు సంబంధించి దళిత బంధు లబ్ధిదారుల పక్షాన అసెంబ్లీలో చర్చించి నిధులను విడుదల అయ్యేలా చూడాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది అని దళిత బంధు సాధన సమితి రాష్ట్ర నాయకులు బత్తుల విద్యాసాగర్ గత కేసీఆర్ ప్రభుత్వం వెనుకబడిన దళితులను, దళిత వర్గాలను అభివృద్ధి చెందుటకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం ద్వారా ఎంతోమంది అభివృద్ధి చెందిటం జరిగిందని ఆ పథకం కొనసాగింపులో భాగంగా కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండో విడతగా నియోజకవర్గానికి వంద మందిని ఎంపిక చేసి నిధులను జిల్లా కలెక్టర్ల అకౌంట్లో జమ చేయగా అట్టి డబ్బులు ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కారు లబ్ధిదారులకు ఇవ్వనీయకుండా దళితులపై కక్షపూరితంగా అకౌంట్లను ఫ్రీజు చేయడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వం కేటాయించిన నిధులను విడుదల చేసి దళితుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎక్కువ నిధులు కేటాయించి అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా దళితుల అభివృద్ధికి పాటుపడే విధంగా చూడాలని కోరారు. జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి దళితులను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందే విధంగా చూడాలని కేటీఆర్ ని కలవడం జరిగిందని దళిత బంద్ సాధన సమితి రాష్ట్ర నాయకులు బత్తల విద్యాసాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బందు లబ్ధిదారులు బత్తుల విజయ్ కుమార్, కొచ్చర్ల బాబు, ఉప్పలయ్య, బత్తుల గాంధీ, జోషి, కుమార్, బచ్చలకూరి సైదులు, పాల్గొన్నారు



## దాహార్తి తీర్చే చలివేంద్రం
# ఏర్పాటు అభినందనీయం

**తొర్రూర్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వద్ద సబ్ కంట్రోల్ ముందు శ్రీ వాసవి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను గురువారం స్థానిక ఎస్సై ఉపేందర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేసారు. ఈ సందర్భంగా వారు వాసవి మాత చిత్రపటానికి పుష్పమాల వేసిన అనంతరం మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభమై రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, బాటసారుల దాహార్తి ని తీర్చేందుకు ఆలయం తరుపున, చలివేంద్రం ఏర్పాటు చేయడం మజ్జిగ వితరణ కూడా చేయడం అభినందనీయం అన్నారు. వృద్ధులు పిల్లలు వేసవి తాపనికి గురి కావద్దని తగు జాగ్రత్తలు తీసికోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి దేవస్థాన కమిటీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి వుప్పల నాగేశ్వర్ రావు కోశాధికారి దారం కుమారస్వామి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, కోశాధికారి గోపారపు నిరంజన్, ఆర్య వైష్యాలు వ్యాపారులు బోనగిరి శంకర్, దామెర సరేష్, విశ్వ ప్రసాద్,చీదర వీరన్న, మాశెట్టి రమేష్,నాళ్ల కృష్ణ మూర్తి, చలువాది శ్రీనివాస రావు వంశీ కృష్ణ, కందగట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సంతోషకర వాతావరణంలో
# హోళి పండగ జరుపుకోవాలి

- ఎస్సై నరేష్

**గరిడేపల్లి, విశాలభారతి:**



హోళీ పండుగ సందర్భంగా గరిడేపల్లి ఎస్సై నరేష్ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ఉత్సవం జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దని,సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఆయన తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలని, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దని కోరారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లోద్దని సూచించారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.



# నూతన ఎమ్మెల్యేకి ఘన సన్మానం

**చౌటుప్పల్, విశాలభారతి:**

శాసన మండలి సభ్యునిగా నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంను హైదరాబాద్ మగ్దూం భవన్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ పార్టీ నాయకులతో కలిసి చౌటుప్పల్ మండలం సిపిఐ కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి నెల్లికంటి సత్యం ను శాలువాతో సన్మానించారు. అనంతరం పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకత్వానికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు పార్టీ నాయకత్వానికి ప్రత్యేకంగా జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. నెల్లికంటి సత్యం కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిపిఐ పార్టీ మరింత బలపడే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి న్యాయం జరుగుతుందని నెల్లికంటి సత్యంకు ఎమ్మెల్సీ ఇవ్వడంతో తేటతెల్లమైందని అన్నారు.

# బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోవాలి

**నాగరం, విశాలభారతి:**



తెలంగాణ రాష్ట్రంలోని మహాత్మజ్యోతిబాపూలే బీసీ గురుకులంలో 6, 7,8,9వ తరగతిలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ సీట్లకు ప్రవేశ కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని బీసీ గురుకుల బాయ్స్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ నాగారం ప్రిన్సిపల్ జి.సునీత గురువారం తెలిపారు.ఈ సందర్భంగా 202526 సంవత్సరానికి సంబంధించి 6, 7, 8,9 తరగతులకు సంబంధించినటువంటి ప్రవేశం కొరకు విద్యార్థులు mjptbcadmissions.org వెబ్ సైట్ నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు ప్రారంభం 06.03.2025 నుండి 31.03.2025 వరకు అప్లై చేసుకోవాలన్నారు.అందుకు సంబంధించి, విద్యార్థులు కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, స్టడీ / బోనఫైడ్, ఆధార్ కార్డ్, ఫోటో మొదలైన వాటితో బీసీ, ఎస్సీ, ఎస్టీ , ఓ.సి విద్యార్థులు అప్లై చేసుకోవలన్నారు. అదేవిధంగా ప్రవేశ పరీక్ష 20.04.2025 ఆదివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో పరీక్ష నిర్వహించబడుతుందన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
14.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com

vishalabharathi Telugu Daily

## లక్షకు చేరువలో బంగారం

తరువాయి భాగం:మార్కెట్లలో పెరిగిన డిమాండ్ కారణంగా దేశీయంగా మరోసారి పసిడి ధర ఆకాశాన్ని తాకింది. దేశ రాజధాని దిల్లీలో గురువారం 10 గ్రాముల 99.9 శాతం స్వచ్ఛమైన పుత్తడి ధర రూ.90,500కి చేరింది. ఫిబ్రవరి 20న పసిడి ధర రూ.89,450గా నమోదైంది. మళ్లీ దాదాపు 20 రోజుల తర్వాత బంగారం ధర రూ.90,000 స్థాయికి చేరిందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అటు వెండి సైతం ఒక్క రోజులో కిలోకు వెయ్యి రూపాయలు మేర పెరిగింది. గత ట్రేడింగ్ సెషన్‌లో రూ.1,07,000గా ఉన్న వెండి ధర రూ.1,08,000కు చేరింది. ఇది ఐదు నెలల గరిష్ఠానికి సమానం. అంతర్జాతీయంగా చూస్తే బంగారం ఔన్సు ధర 2946 డాలర్లకు చేరింది. అమెరికాలో తాజాగా వెలువడిన ద్రవ్యోల్బణ గణాంకాలు పసిడి ధర పెరగడానికి కారణమయ్యాయి. అంచనాల కంటే తక్కువగా ద్రవ్యోల్బణం నమోదు కావడంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించేందుకు మార్గం సుగమం అవుతుంది. ఈ కారణంతోనే బంగారం వైపు పెట్టుబడులు మళ్లుతున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లో సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు.

# GENERAL NEWS



## సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనువాసుకు సన్మానం

సూర్యాపేట,విశాలభారతి:

ఇటీవల సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన గట్టు శ్రీనివాస్ గుప్తా ఎన్నికై, ఈనెల 12న ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సూర్యాపేటలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిర కమిటీ సభ్యులు గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గట్టు శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సూర్యాపేట జిల్లా ప్రజలు ఆధ్యాత్మిక సేవలో ముందుంటారని కొనియాడారు. శ్రీ వేదాంత భజన మందిరం ఎన్నో ఏళ్లుగా ఆధ్యాత్మిక తను పెంపొందిస్తూ శ్రీరామనవమి, గణపతినవరాత్రులు పెద్ద ఎత్తున నిర్వహిస్తూ భక్తి భావం పెంపొందిస్తున్నారని కొనియాడారు. నా వంతుగా మందిరం కు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆశీస్సులతో ఈ పదవి చేపట్టటం ఆనందంగా ఉందన్నారు.సన్మానించిన వారిలో శ్రీ వేదాంత బజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, సహాయ కార్యదర్శి సోమ సుమన్ తదితరులు ఉన్నారు. అదే విధంగా వాసవి వనితా క్లబ్ కోశాదికారి మేకప్ పద్మజ అధ్వర్యంలో గట్టు శ్రీనివాసు గుప్తాకు సన్మానం చేశారు.





## గ్రామాల అభివృద్ధి చేయడమే బీజేపీ లక్ష్యం

- సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం
- బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్

ఎల్కతుర్తి, విశాలభారతి:

ఎల్కతుర్తి మండలం దామెర మరియు పేంచికలపేట్ గ్రామంలో MGNREGS స్పెషల్ గ్రాండ్స్ నిధుల నుండి కొత్త సీసీ రోడ్డు నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి గ్రామములో సీసీ రోడ్లు మరియు సైడ్ కాలువకు నిర్మించి గ్రామాల అభివృద్ధి చేయడమే బీజేపీ లక్ష్యం అని గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాలలో సమస్యలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామాలను అభివృద్ధి చెందే దిశగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ నిధుల విడుదలకు తోడ్పడిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్. జనగనీ కిష్టయ్య. ఆడెపు శ్రీ వర్ధన్. సామల సురేష్ రెడ్డి మాజీ సర్పంచ్...కోడం రమేష్. వంగ రమేష్. సుకిన్ సుధాకర్ రావు. ఉడుత సూర్యనారాయణ. ఠాగూర్ శ్యాంసింగ్. ఎడ్ల రగోతం రెడ్డి. కొమ్మిడి లచ్చిరెడ్డి. ఆవుల రాజు. బొక్కలపాటి కుమారస్వామి. గొర్రె అరవింద్. దాసరి తేజ. పాల్గొన్నారు



## మహిళలే సనాతన ధర్మ పరిరక్షకులు

- విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి తెలంగాణ ప్రాంత సహ సంయోజిక సద్ది శ్రీవాణి.

సూర్యాపేట,విశాలభారతి:

మహిళలే సనాతన ధర్మ పరిరక్షకులని విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి తెలంగాణ ప్రాంత సహ సంయోజిక సద్ది శ్రీవాణి తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ విజయ ఆంజనేయ స్వామి దేవాలయంలో దుర్గామాత ఉత్సవ సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో సత్సంగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళలే సనాతన ధర్మ పరిరక్షకులని , తల్లులు తమ పిల్లలకు జీజియా మాత లాగ చిన్నప్పటి నుండి చదువుతో పాటు ఉత్తమ సంస్కారాలు, ధైర్య సాహసాలు నేర్పించాలన్నారు .మన సనాతన ధర్మంలో తల్లి ఒడే మొదటి సంస్కార కేంద్రమని పేర్కొన్నారు.మహిళలు వారానికి ఒక గంట సేపు సత్సంగం నిర్వహించుకోవడం ద్వారా మనందరిలో ఐక్యతా భావం,మానసిక ప్రశాంతత తో పాటు భక్తి భావం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్. పి. మాతృశక్తి సూర్యాపేట జిల్లా సంయోజిక రౌతు కావ్య, పర్వతం కృష్ణవేణి, నాగవెల్లి మంగతాయి,ఉమ,అరుణ,నాగమణి,ఉపేంద్ర,రత్నకుమారి,హిమ,రమ,అంజి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ విఎన్ హైస్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

సూర్యాపేట,విశాలభారతి:

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని జనగాం క్రాస్ రోడ్డు లోని ఎస్ విఎన్ హైస్కూల్ నందు గురువారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, వివిధ శాఖల అధికారులుగా వేశాధారణలో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. జగన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, భవిష్యత్తులో ఉన్నతమైన చదువులు చదివి తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనభర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కర స్పాండెంట్ ఎల్. అనిత జగన్ మోహన్, జి. భానురేఖ, సునీత, జగదీశ్వరీ, సుధ, ఉమా మహేశ్వరి, మౌనిక,పద్మలత, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేయం నేతల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

- రైతాంగ సమస్యలు పరిష్కరించాలి
- ఎస్ కేయం

సూర్యాపేట,విశాలభారతి:



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మార్చి 13న సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి రద్దు నిరాకరించింది. అయినప్పటికీ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలలో ఎస్కేయంలో భాగస్వామ్య సంఘాల నేతలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్కేయం జిల్లా కన్వీనర్ లు మల్లు నాగార్జున రెడ్డి, మాండారి డేవిడ్ కుమార్, గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వంపై పోరాటం చేస్తున్న ఎస్ కే యం చేస్తున్న ధర్నాకు అనుమతి ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ కాల్వ ద్వారా నీటిని విడుదల చేయకపోవడం మూలంగా సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గంలో రైతుల పంట పొలాలు వేలాది ఎకరాల్లో ఎండిపోయాయని అన్నారు. ఎస్సారెస్పీ ద్వారా చివరి తడికి నీరు అందిస్తే పంటలు ఎండిపోయే పరిస్థితి దాపరించేది కాదన్నారు. తక్షణమే అధికారులు గ్రామాల్లో పర్యటించి ఎండిపోయిన పొలాలను గుర్తించి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



## ముజీబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

- ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నంతకాలం కొనసాగిస్తా
- హాజరైన ప్రముఖులు కోదండరాం,
- అద్దంకి దయాకర్, ఫహీముద్దీన్ ఖురేషి, మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస్

విశాలభారతి,హైదరాబాద్:

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘ, ప్రధాన కార్యదర్శి మరియు అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ అధక్షుడు డాక్టర్. ఎస్.ఎం.హుస్సాని (ముజీబ్) ఆధ్వర్యంలో గురువారం గృహకల్ప కార్యాలయం నాంపల్లిలో ఇఫ్తార్ విందు ఘనంగా ఏర్పాటు చేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా కోదండరాం, అద్దంకి దయాకర్, ఫహీముద్దీన్ ఖురేషి, మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస్ వచ్చారు.ఈ కార్యక్రమంలో సుమారు 2000 ఉద్యోగులు పాల్గొన్నారు. ఇఫ్తార్ కార్యక్రమంలో ఉద్యోగులకు ఫలహాలతో సహా భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో కేంద్ర సంఘ నాయకులు, మహిళ ఉద్యోగులు, హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు మరియు డాక్టర్ ముజీబ్ కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు. అతి కొద్ది సమయంలో ఏర్పాటు చేసి పిలవంగానే విచ్చేసిన ఉద్యోగులందరికీ డా.ముజీబ్ శిరస్సు వంచి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యోగులకు రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని, తాను ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నంతకాలం కొనసాగిస్తానని తెలియజేశారు.



## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు

విశాలభారతి,చిగురుమామిడి:

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా పిల్లలు గోగు(మోదుగ) పువ్వుతో తయారుచేసిన రంగులను పిల్లలు ఒకరిపై ఒకరు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ హోళిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని చంపడానికి ప్రయత్నించి తానే మంటల్లో కాలిపోవడం జరుగుతుంది. కాబట్టి గురువారం హోలీ డే గా జరుపుకుంటారు కుల మతాలకతీతంగా దేశమంతటా జరుపుకునే పండుగ హోలీ పండుగ అని అన్నారు. శివుడి తపస్సును భంగం చేసిన మన్మధుడిని శివుడు తన మూడవ కన్ను తెరిచి మన్మధుడిని దహింప చేయడం జరుగుతుంది కాబట్టి హోలీకి ఒక రోజు ముందు కామ దహనం జరుపుకుంటారు అని తెలియజేశారు. హానికరమైన రసాయనాలతో తయారుచేసిన రంగులను వాడకూడదు ప్రకృతిలో లభించే పువ్వులతో తయారుచేసిన రంగులనే వాడాలని పిల్లలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మంజుల. రమ్య. సంధ్య. శైలజ. రాధిక. జరిన. సన. జ్యోతి ప్రవకులు. సంగీత కుజూర్. సావిత్రి మాలిక్. చాందిని నాయక్. సుస్మిత తదితరులు పాల్గొన్నారు.



## కొప్పుల వేణారెడ్డిని ఘనంగా సన్మానించిన మెడికల్ అసోసియేషన్

సూర్యాపేట,విశాలభారతి:

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనముగా బాధ్యతలు చేపట్టిన కొప్పుల వేణారెడ్డిని గురువారం సూర్యాపేట మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సూర్యాపేట జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు యామ ప్రభాకర్, ఫార్మసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అధ్యక్షులు ముశం హరి ,ప్రధాన కార్యదర్శులు గుండా శ్రీనివాస్ ,ఊట్కూరి సైదులు కోశాధికారులు చందన లింగయ్య ,కర్నాటి వెంకటేశ్వర్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ మనసాని నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
14.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## భీమ్‌గల్ ఎంపిడిఓకు సన్మానం...



బాల్కొండ,విశాలభారతి
తెలంగాణ రాష్ట్ర ఎంపిడిఓ సెంట్రల్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షునిగా భీమ్‌గల్ ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్ ని మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అదేవిధంగా భీమ్‌గల్ ఐసీడీఎస్ సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ జావేద్ అలి,ఏపీవో నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ ప్రిన్స్,జూనియర్ అసిస్టెంట్లు,సిడిపిఓ జ్ఞానేశ్వరి, సూపర్ వైజర్ శారద, అంగన్వాడిలు పాల్గొన్నారు.

# మంత్రి ఇలాకాలో.. గులాబీ నాయకుల రాజకీయం

- సివిల్ పంచాయితీలు... ఠాణా సెటిల్మెంట్లు.. ఇసుక దందా..
- అన్నింట్లో వారిదే పలుకుబడి
- పల్లెల్లో పాత సర్పంచ్ ల హవా
- హస్తం నేతలకు ఆదరణ కరువు
- ఖాతరు చేయని అధికారులు
- గులాబీ నేతలకు మాత్రం జీ హుజూర్
- కట్టడి చేయకుంటే కష్టమే
- మంత్రికి పార్టీ శ్రేణుల విన్నపం

సైదాపూర్ , విశాలభారతి:
కాంగ్రెస్ పార్టీ అంటే ఎంతో అభిమానం. ఆ ఇష్టంతోనే రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి పార్టీ వెంటే ఉంటున్న. ఇగ అయిపోయిందనుకున్న టైంలో పార్టీని బతికించుకున్నం. తీరా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మమ్మల్ని పట్టించుకునేటోళ్లు లేరు. కనీసం పనులన్నా చేయించుకుందాం అనుకుంటే అధికారులు దగ్గరకు రానియడం లేదు. పోలీస్ స్టేషన్లో పరిస్థితి చెప్పొద్దు. అదే బిఆర్ ఎస్ పార్టీ నాయకులు వెళ్తే సాదర స్వాగతం పలుకుతున్నారు. వారు చెప్పిన పనులన్నీ చేసి పెడుతున్నారు. ఊళ్లో ముఖం ఎత్తుకొని తిరగలేని పరిస్థితి నెలకొంది. మంత్రి ఇగ పట్టించుకుంటడు అగపట్టించుకుంటడంటే ఆ ఊసే లేదు. ఇలాగైతే కష్టమే.సైదాపూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకుని ఆవేదన ఇది ఇది ఒక సైదాపూర్ లోనే కాదు హుస్నాబాద్ నియోజకవర్గం అంతా ఇదే పరిస్థితి దాపురించింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను పక్కనపెట్టి ఏం లేని బీఆర్ఎస్ నాయకులు హవా కొనసాగిస్తున్నారు. ఇసుక దందా, సివిల్ పంచాయతీలు, ఠాణాల్లో సెటిల్మెంట్లు.. ఒకటేమిటి అన్నింట్లో వారు తల దూరుస్తున్నారు. పనులన్నీ చక్కబెట్టుకుంటున్నారు. వారి అనుచరుగణానికి సైతం పనులు చేసి పెడుతున్నారు. అధికారులు, పోలీసులు కూడా వారికే వంత పాడుతున్నారు.

**తాజా మాజీల హవా**
గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ సర్పంచ్ ల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడీలు, ఇతర సిబ్బందిపై ఆధిపత్యం చెలాయిస్తున్నారు. వారు చెప్పిందే వినాలంటూ తెగేసి చెబుతున్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు సైతం తాజా మాజీ సర్పంచ్ లకే అంటగాగుతున్నారు.



**- కాంగ్రెస్ నాయకులకు కష్టకాలం**
మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న కాంగ్రెస్ నాయకులకు మాత్రం కష్ట కాలం దాపురించింది. కష్టకాలంలో పార్టీని భుజాల మీద వేసుకొని నడిపించిన వారి పరిస్థితి ఇప్పుడు అగమ్య గోచరంగా మారింది. అధికారులు, పోలీసులు వారిని ఖాతర్ చేయడం లేదు. కనీసం దగ్గరకు కూడా రానీయడం లేదు. అదే బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మాత్రం సెల్యూట్ కొట్టి వారితో చట్టా పట్టాలేసుకొని తిరుగుతున్నారు.




## విద్యుత్ శాఖ రైతు పొలం బాట

విశాలభారతి,భీమదేవరపల్లి/ హనుమకొండ :
టీజీఎన్‌పీడీసీఎల్ విద్యుత్ అధికారులు పొలం బాట పట్టారు. తాజాగా హనుమకొండ జిల్లా చింతగట్టు టౌన్ సెక్షన్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది రైతులతో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలోనే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారికి మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకుంటే కలిగే లాభాలపై అధికారులు రైతులకు వివరించారు. రైతులకు తడి చేతులతో స్టార్టర్ బాక్సులు ముట్టుకోకూడదని, ఐరన్ స్టార్టర్ బాక్సులు బదులు ప్లాస్టిక్ స్టార్టర్స్ ను పెట్టుకోవాలని సూచించారు. విద్యుత్ లైన్ మెన్ కు చెప్పకుండా ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఎలాంటి మరమ్మతులు చెయ్యకూడదని రైతులకూ అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది ఏడిఈ అశోక్, ఏఈ సత్యనారాయణ, ఎఫ్ఎం అరవింద్, లైన్ మేన్ లు రవీందర్, శ్రీనివాస్, ఏఎల్ఎం రవి, సృజన్, రమేష్, సాంబరాజు, సాయి, స్థానిక రైతులు పాల్గొన్నారు.




## విద్యార్థిపై దాడి చేసిన టీచర్ ను సస్పెండ్ చేయాలి

బాల్కొండ,విశాలభారతి:
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఐక్యత,ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో భీమ్‌గల్ మండలం పల్లికొండ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 7వతరగతి విద్యార్థిపై దాడి చేసిన టీచర్ భూమేశ్వర్ ను విధుల నుండి తొలగించాలని కోరుతూ మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్,ఎన్ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు రెహమాన్ లు మాట్లాడుతూ మండల పరిధిలో గల పలికొండ గ్రామ జడ్పీ హైస్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి రిశిక్ మరొ విద్యార్థి అల్లరి చేస్తున్నారని టీచర్ భూమేశ్వర్ ఇద్దరినీ పరుష పద జాలంతో మందలించడం జరిగిందని అన్నారు.అంతే కాకుండా విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పాల్సిన టీచర్ నేడు అతి కిరాతకంగా విద్యార్థి రిశిక్ తలపై బలంగా దాడి చేశారని, దానిమూలంగా విద్యార్థి తలకు తీవ్రంగ గాయం కావడంతో రక్తం రావడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో ఇటువంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రధానోపాధ్యాయురాలు ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. కేవలం విద్యార్థులపై దాడులు చేస్తున్న భూమేష్ టీచర్ ను కాపాడడం కోసం అక్కడున్న ఉపాధ్యాయులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.గతంలో అనేక ఘటనలు జరిగినప్పటికి కూడ టీచర్ భూమేశ్వర్ ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు. మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు ఇటువంటి ఘటనలు పునరుద్ధం కాకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని గుర్తు చేశారు. తక్షణమే అధికారులు స్పందించి విద్యార్థిపై దాడికి పాల్పడిన టీచర్ భూమేశ్వర్ ను విధుల నుండి తొలగించాలని,పాఠశాలలో మంచి వాతావరణం తీసుకొచ్చి ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయురాలు,విద్యాశాఖ అధికారులదే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఆర్మూర్ ఏరియా ఉపాధ్యక్షులు జి.వినోద్,కార్యదర్శి సిద్ధార్థ, ఎన్ఎస్యుఐ నాయకులు రెహమాన్,అజయ్,లక్ష్మణ్,కార్తిక్,నాని, విశ్వక్ తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

ఆమనగల్లు,విశాలభారతి:
రాష్ట్రంలో 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ కొన్ని నెలలుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న గట్టుఇప్పలపల్లి జేఏసీ నాయకులు గురువారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టులు చేసి ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆమనగల్లు పోలీస్ స్టేషన్ చేరుకొని జేఏసీ నాయకులను సంఘీభావం తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గట్టు ఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఇప్పుడు ఆ మాటలని గాలికి వదిలేశారన్నారు. వెంటనే గ్రామస్తులని విడుదల చేసి గట్టు ఇప్పలపల్లి మండల ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేయాలని అయినా డిమాండ్ చేశారు. ఆయన వెంట మున్సిపల్ అధ్యక్షుడు పత్య నాయక్, మాజీ డైరెక్టర్ రమేష్‌నాయక్, దేరంగుల వెంకటేష్, సైదులు గౌడ్, రమేష్, మహేష్, గ్రామస్తులు చంద్రశేఖర్ రెడ్డి, వెంకటయ్య శరత్ చంద్ర అశోక్ మహేష్ కృష్ణయ్య దుబ్బ చెన్నయ్య రాజేందర్ ఆంజనేయులు రత్నయ్య వెంకటయ్య రాజు నవీన్ పవన్ తదితరులున్నారు.

## విద్యార్థి జీవితంలో సోషల్ మీడియా పాత్ర

- టిఎస్ఎస్ఓ సోషల్ మీడియా ఇంచార్జ్ గా చిక్కి



ఆమనగల్లు,విశాలభారతి:
తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజింగ్ (టిఎస్ఎస్ఓ) సోషల్ మీడియా ఇన్చార్జ్ గా ఆమనగల్లు పట్టణ కేంద్రానికి చెందిన మీసాల చిక్కి నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మి నివాస్ గురువారం హైదరాబాద్ అరాంఘడ్ లోని టిఎస్ఎస్ఓ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం టిఎస్ఎస్ఓ నిరంతరం పోరాడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు నెలకొన్న సమస్యలపై అదేవిధంగా ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు పలు సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. అనంతరం చిక్కి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశాన్ని కల్పించిన లక్ష్మీ నివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ కోఆర్డినేటర్ కర్రే సుదర్శన్, రాష్ట్ర నాయకులు సుధాకర్ సంపత్ తదితరులున్నారు.

## ఇతరులకు ఇబ్బంది కలగకుండా హోలీ నిర్వహించుకోవాలి

- ఎస్సై సురేష్




నర్సింహులపేట, విశాలభారతి:
ఇతరులకు ఇబ్బందులు కలగకుండా హోలీని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని నర్సింహులపేట ఎస్సై సురేష్ కోరారు. శుక్రవారం హోలీ సందర్భంగా మండల ప్రజలందరికీ ముందుగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.పండగ ఉత్సవాలు జరుపుకునే యువత ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు.మద్యానికి దూరంగా ఉండాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తామని పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ప్రార్థన మందిరాల వద్ద రంగులు చల్లవద్దని అన్నారు.

## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలి



ఆమనగల్లు,విశాలభారతి:
శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలే మల్లయ్య అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళితులను అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టాలని స్పీకర్ను చేస్తే అహంకారంతో దళితుడైన స్పీకర్ గారిని ఏక వచనంతో మాట్లాడడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీనుంచి సస్పెండ్ చేసి బహిష్కరించాలి స్పీకర్కు వెంటనే క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు...



## భీమ్‌గల్ లో ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

బాల్కొండ,విశాలభారతి:
భారత రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు నిజామాబాద్, కామారెడ్డి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను భీమ్‌గల్ పట్టణ కేంద్రంలో బాల్కొండ జాగృతి కన్వీనర్ జోగన్నపల్లి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని బాపూజీ నగర్ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో పిల్లలతో కేక్ కట్టింగ్ చేసి,పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాల్కొండ జాగృతి కన్వీనర్ జోగన్నపల్లి సతీష్ గౌడ్ మాట్లాడుతూ... ఎమ్మెల్సీ కవిత ఇలాంటి పుట్టిన రోజులు మరిఎన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా కొశాకధికారి కర్నల ధీరజ్ బాబు,భీమ్‌గల్ మండల జాగృతి అధ్యక్షుడు జిందం రాజేష్,మైనార్టీ కార్యకర్తలు అవైస్,అఫ్సర్,మేముద్ తదితరులు పాల్గోన్నారు.




## మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు

- మద్యం తాగి వాహనాలు నడపవద్దు.
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.
- ట్రాఫిక్ ఎస్సై సాయిరాం.

సూర్యాపేట,విశాలభారతి:
మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని అదేవిధంగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయి రాం అన్నారు. గురువారం సూర్యాపేటలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో వాహన చోదకులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ... ఈరోజు త్రిబుల్ రైడింగ్ చేస్తున్న 12 మంది వాహన చోదకులకు జరీమన విధించడం జరిగిందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఐదుగురుకు, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న ఆరుగురికి జరిమానా విధించడం జరిగిందని చెప్పారు.ప్రమాదాల నివారణ కోసమే పోలీసులు పని చేస్తున్నారని, వాహనదారులు ట్రాఫిక్ నియమాలుఉల్లంఘించవద్దని అన్నారు. సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ట్రాఫిక్ నిబంధనలు,సురక్షితమైన డ్రైవింగ్ గురించి తగు జాగ్రత్తలు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
14.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





ప్రొఫెసర్ మంజుశ్రీకి సత్కరిస్తున్న మొల్ల కవయిత్రి వేదిక

## డాక్టర్ మంజుశ్రీకి మొల్ల సాహిత్య పురస్కారం

శేరిలింగంపల్లి,విశాలభారతి:

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, (పటాన్ చెరువు)తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. మంజుశ్రీ కి గురువారం తాండూరు కవయిత్రి మొల్ల కళావేదిక,ఆధ్వర్యంలో మొల్ల సాహిత్య పురస్కారం2025 తో సత్కరించారు.వీరితోపాటు ఈ సంస్థ మరో ముగ్గురికి ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది.ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ బివోఎస్ చైర్మెన్ ప్రొఫెసర్ ఏ విజయలక్ష్మి, పదవి విరమణ చేసిన ఉపాధ్యాయుని డాక్టర్ జ్వలిత,ప్రభుత్వ ఉపాధ్యాయుని వాణి సక్కుబాయిలకు మొల్ల సాహిత్య పురస్కారాన్ని అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్ ప్రొఫెసర్ ఎ.విజయలక్ష్మి, గౌరవ అతిథిగా తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కేవీఎం వెంకట ప్రజాపతి, ప్రధాన కార్యదర్శి వెంకట్ వంశ రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### శివగంగ కాలనీలో

## హైడ్రా అధికారుల పర్యటన

ఎల్బీనగర్,విశాలభారతి:

పార్కు స్థలం కబ్జా అయిందని వచ్చిన ఫిర్యాదుతో గురువారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శివగంగ కాలనీకి హైడ్రా అధికారులు విచ్చేసినట్లు కాలనీ అధ్యక్షుడు తొంట బాబు తెలిపారు. శివం హిల్స్ కాలనీవాసి అయిన చంద్రారెడ్డి సుమారు 153 గజాల స్థలాన్ని కబ్జా చేసినట్లు హైడ్రాధికారికి కాలనీవాసులు తెలపగా తాను కబ్జా చేసినట్లు వాస్తవమేనని చంద్రారెడ్డి అధికారుల ముందు ఒప్పుకున్నాడు.ఈ స్థలాన్ని కబ్జా చేసినట్లు గతంలో జోనల్ కమీషనర్, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లలో, ప్రజావాణిలో పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు వాపోయారు. శివగంగ కాలనీ పేరు చెప్పుకొని లెటర్ ప్యాడ్లు తయారు చేయించి కాలనీలలో తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని కాలనీవాసులు చంద్రారెడ్డిపై ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం బహిరంగ మార్కెట్ అట్టి భూమి విలువ సుమారు కోటి రూపాయలు ఉంటుందని కాలనీవాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నకిరేకంటి వెంకటేష్ గౌడ్, సెక్రెటరీ సతీష్ రెడ్డి, దుర్గం నరసింహ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ యూనివర్సిటీకి

## ఈశ్వరీ బాయి పేరు పెట్టాలి

- డా,మంచాల లింగస్వామి
- అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాల పొలిటికల్ జేఏసీ చైర్మన్



విశాలభారతి, ఓయూ:

నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ విశ్వవిద్యాలయానికి తెలంగాణ పోరాట యోధురాలు జె. ఈశ్వరీ బాయి పేరు పెట్టి "ఈశ్వరీ బాయి తెలంగాణ విశ్వవిద్యాలయం" గా మార్చాలని డిమాండు చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా), అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం, పూలే అంబేద్కర్ యూత్ అసోసియేషన్, తెలంగాణ మాల పొలిటికల్ జేఏసీ పత్రిక ప్రకటన విడుదలలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ మాల పొలిటికల్ జేఏసీ చైర్మన్ డా. మంచాల లింగస్వామి మాట్లాడుతూ. "ఈశ్వరీ బాయి గొప్పతనాన్ని గుర్తించి నిజామాబాద్ జిల్లాలోని తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఈశ్వరీ బాయి పేరు పెట్టాలనే ప్రతిపాదన తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మహిళలు ఇంట్లో నుండి బయట సమాజంలోకి రాని ఆరోజుల్లోనే సామాజిక ఉద్యమకారిణిగా తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన ఈశ్వరీ బాయి పేరును తెలంగాణ విశ్వవిద్యాలయంకు పెట్టి జె.ఈశ్వరీ బాయి తెలంగాణ విశ్వవిద్యాలయంగా మార్చడం సముచితంగా ఉంటుందని పేర్కొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
అందోజు రవీంద్ర చారి



పెద్ద అంబర్పేట్, విశాలభారతి:

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టు మండల్, రావి నారాయణరెడ్డి కాలనీ 3 నందు చలివేంద్రం ఏర్పాటు చేసిన వడ్త్యా రమేష్ నాయక్ ప్రియా, కవిత దంపతుల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు, అజ్మీర హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహా, కాటి అరుణ, వట్టి నవనీత, దాసరి ప్రసాద్ మరియు దేవమ్మ, దూపం నిరంజన్, రామవత్ సక్కు నాయక్, సైదులు ముదిరాజ్, ఆవుల యాదగిరి, రఘువేందర్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## మ్మెల్సీ కవితకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



ఆర్మూర్,విశాలభారతి.

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు సందర్భంగా గురువారం ఆమెకు బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని ఆమె నివాసానికి వెళ్లి పుట్టిన రోజు శభాకాంక్షలు తెలిపి,పుష్పగుచ్ఛం అందజేశారు. అభినవ తెలంగాణ బతుకమ్మగా రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్న కవిత నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని జీవన్ రెడ్డి ఆకాంక్షించారు.

# నకిలీ కరెన్సీ రాకెట్ ముఠా అరెస్టు

- పట్టుకొన్న ఎల్బీనగర్ పోలీసులు

ఎ ల్బీ నగర్,విశాలభారతి:



పోలీసులు ఛేదించి ఏడుగురు నిందితులను అరెస్టు చేసిన ఘటన గురువారం చోటుచేసుకుంది. నిందితుల వద్ద నుంచి రూ.11.50 లక్షల నకిలీ కరెన్సీ, రూ. 4 లక్షల అసలు కరెన్సీ, 7 మొబైల్ ఫోన్లు, ఒక హోండా సిటీ కారును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీలోని హిల్స్ కాలనీలో నివాసముంటున్న చిన్నోళ్ల మాణిక్య రెడ్డి (49), నల్గొండ జిల్లా దోమలపల్లి మండలం పారాపల్లిగూడెం గ్రామానికి చెందిన మామిళ్ల జానయ్య (34), రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోయపల్లి గ్రామానికి చెందిన బిలకంటి భరత్ కుమార్ (36), మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన జెల్లా వెంకటేశ్ (31), రంగారెడ్డి జిల్లా మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన డొంకని సత్యనారాయణ(40), మహబూబ్ నగర్జిల్లా తొర్రూర్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల వెంకటేశ్(28), ఏపీలోని విశాఖపట్నం జిల్లా బాపూజీనగర్, కంచర్లపాలెంకు చెందిన 3. శివశంకర్(27), పరారీలో ఉన్న గుజరాత్ OP అహ్మదాబాద్ కు చెందిన సురేశ్ అలియాస్ సురేశ్ భాయ్ మొత్తం ఎనిమిది మంది ముఠాగా ఏర్పడి నకిలీ కరెన్సీ నోట్లు చలామణి చేస్తున్నారు. కేసులో ప్రధాన నిందితుడు మాణిక్యరెడ్డి కూకట్పల్లి ప్రాంతంలోని నిజాంపేటలో నివసిస్తున్నప్పుడు, అతడి భార్య గుండెపోటుతో మృతి చెందింది. ఈ క్రమంలో అతడి వ్యాపారం పూర్తిగా దెబ్బతిన్నది. తక్కువ సమయంలో సులభంగా డబ్బు సంపాదించడానికి నకిలీ కరెన్సీ చలామణి చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇతడు ఆన్లైన్లో గుజరాత్లోని అహ్మదాబాద్ నివాసి, నకిలీ కరెన్సీ నోట్లను విక్రయించే సురేశ్ అలియాస్ సురేశ్ భాయ్ అనే వ్యక్తిని సంప్రదించాడు. జనవరిలో మాణిక్యరెడ్డి అహ్మదాబాద్కు వెళ్లి సురేశ్ కు రూ. 1 లక్ష ఒరిజినల్ కరెన్సీ చెల్లించి, రూ. 11.50లక్షల నకిలీ కరెన్సీని కొనుగోలు చేశాడు. అనంతరం నకిలీ కరెన్సీ చలామణి చేయడానికి మాణిక్య రెడ్డి తన ప్రణాళికను జానయ్య, జె. వెంకటేశ్, సత్యనారాయణ, భరత్, జి. వెంకటేశ్ కు వివరించాడు. నకిలీ కరెన్సీ తో పాటు నకిలీ బంగారం బిస్కెట్లు విక్రయించడానికి కుట్ర పన్నారు. జానయ్య నకిలీ కరెన్సీని కొనుగోలు చేసేవారిని మాణిక్యరెడ్డికి పరిచయం చేసేవాడు. ఇతను రూ. 1 లక్ష అసలు కరెన్సీని తీసుకొని రూ. 4 లక్షలు నకిలీ కరెన్సీ ఇచ్చేవాడు.మాణిక్య రెడ్డి, అతడి అనుచరులు అక్కడి నుంచి పరారయ్యేవారు. గుజరాత్ కు చెందిన సురేశ్ ఈ నెల 11న మాణిక్యరెడ్డికి ఫోన్ చేసి విశాఖపట్నంలోని కంచర్లపాలెం నివాసి శివశంకర్ను ఫోన్ ద్వారా పరిచయం చేసి నకిలీ కరెన్సీ నోట్లు ఇవ్వాలని సూచించాడు. శివశంకర్ ను హైదరాబాద్ కు రావాలని మాణిక్య రెడ్డి చెప్పాడు. ఈ క్రమంలో ఈనెల 13న శివ శంకర్ రూ. 4 లక్షల అసలు కరెన్సీతో హైదరాబాద్ లోని ఎల్బీనగర్ ప్రాంతం చింతలకుంటకు వచ్చాడు. చింతలకుంట చెక్పోస్ట్ సమీపంలోని మెక్డొనాల్డ్స్ ఎదురుగా మాణిక్యరెడ్డి, అతడి అనుచరులతో వ్యాపారం చేస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్బీనగర్ పోలీసులు మొత్తం ఏడుగురు నిందితులను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించారు. వీరి నుంచి (TS08EM1233), 10 □□ బంగారు బిస్కెట్లు, రూ.11.50 లక్షల నకిలీ కరెన్సీ, రూ. 4 లక్షల అసలు కరెన్సీ, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ఏడుగురు నిందితులను రిమాండ్ కు తరలించారు. కేసు దర్యాప్తులో ఎల్బీనగర్ అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, ఏసీపీ కృష్ణయ్య, సీఐ వినోద్ కుమార్, ఎస్సై నరేందర్ పాల్గొన్నారు.



### బిఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభను

## విజయవంతం చేయండి

- బోరెల్లి సురేష్

విశాలభారతి, ఓయూ:

మన్య శ్రీ కాన్షీరామ్ 91వ, జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఐదవ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ పిలుపునిచ్చారు. బిఎస్ఎఫ్ 5వ రాష్ట్ర మహాసభ గోడపత్రికను గురువారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో విడుదల చేశారు. బిఎస్ఎఫ్ 5వ రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు వలిగొండ నరసింహ, బిఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ ఇన్చార్జి కల్వకుర్తి శ్రీశైలం, బిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆరెకంటి శ్రీకాంత్, మహేష్, ముత్యాల ప్రశాంత్, మధు, సందీప్, దీక్షిత్,రాజు, సైదులు, మహేష్ పాల్గొన్నారు.



### సీసీ రోడ్డు నిర్మాణ పనులు

## త్వరగా పూర్తి చేయాలి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

పెద్ద అంబర్పేట్, విశాలభారతి:

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం డివిజన్ లోని గాయత్రీ నగర్ నూతన సిసి రోడ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఉంటున్నటువంటి నివాసితులకు వాహనదారుల నుండి ఎలాంటి అంతరాయం కలగనీయకుండా ఉండే విధంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీవాసులు శ్రీనివాస్ ,విజయ్ కుమార్,చారి,డిఇ దామోదర్ , ఏఇ హేము నాయక్ , వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### పటేల్ రమేష్ రెడ్డిని కలిసిన

## వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్

సూర్యాపేట,విశాలభారతి:



సూర్యాపేట వ్యవసాయం మార్కెట్ వైస్ చైర్మన్ గా గట్టు శ్రీనివాసు గుప్తా ఇటీవల నియామకమై ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గురువారం హైదరాబాదులోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భముగా గట్టు శ్రీనివాస్ గుప్తా కు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షఫీ వుల్ల, వెలుగు వెంకన్న, రమణారెడ్డి, సైదిరెడ్డి, కరుణాకర్, వీరమల్లు, రమేష్ నాయుడు, ధర్మ తదితరులు ఉన్నారు.





### సప్తవర్ణాల వేడుక హోళీలో

## సహజ సిద్ధ రంగులు వాడండి

- ఎస్ ఆర్ కే స్కూల్లో ముందస్తు వేడుకల సందర్భంగా ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి

విశాలభారతి,భీమదేవరపల్లి :

ముందస్తు హోలీ సంబరాలు మండలంలోని ముల్కనూర్ గ్రామంలోని ఎస్ ఆర్ కె ఇంగ్లీష్మీడియం పాఠశాలలో ముందస్తుగా ఆనందోత్సవాల నడుమ హోలీ సంబరాలు గురువారం నిర్వహించారు . విద్యార్థులు ఉపాధ్యాయులు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందం వ్యక్తం చేశారు. సప్తవర్ణాల వేడుక హోలీని చిన్నా పెద్దా తేడాలేకుండా రంగులు చేతపట్టుకొని ఒకరిపై ఒకరు చల్లుకునున్నారు. పాటలు పాడుతూ, ఆటలాడుతూ, నృత్యాలు చేస్తూ జరుపుకున్నారు. కాగా, కెమికల్ కలర్స్కు బదులు సహజ సిద్ధ రంగులు వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు కవిత, మహేశ్వరి, శృతి, అస్మ, లావణ్య, జి. అశ్విని, ప్రవళిక, రామకృష్ణ, ఏ. అశ్విని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
14.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# డాక్టర్ సుధాకర్ రావు సేవలు చిరస్మరణీయం

- తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ - 143 జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల వినోద్ రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:**

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్. సుధాకర్ రావు పాలకుర్తి (పాత చెన్నూరు) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల వినోద్ రెడ్డి అన్నారు.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమురు గొమ్ముల సుధాకర్ రావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆయన అభిమానుల ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. వర్ధంతి కార్యక్రమంలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల వినోద్ రెడ్డి మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గ (ప్రస్తుత పాలకుర్తి) శాసనసభ్యుడిగా పనిచేసిన సుధాకర్ రావు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారన్నారు.పాలకుర్తి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని తెలిపారు.గిరిజన తండాలకు, మారుమూల గ్రామాలకు రహదారుల ఏర్పాటు, వందల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత సుధాకర్ రావు కే దక్కిందన్నారు. తండ్రి మాజీ మంత్రి యతి రాజారావు రాజకీయ వారసుడిగా రంగంలోకి వచ్చిన సుధాకర్ రావు విలువలతో కూడిన రాజకీయాలు చేశాడని తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు మహమ్మద్ అమీర్, పెందోటా కిషన్ చారి,వెల్తూరి పూర్ణ,మడిపెద్ది కార్తీక్, పొన్నోజు యశ్వంత్, ఓరుగంటి సైదులు, రెడ్డబోయిన దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# సినీ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్యని అభినందించిన ఉప్పల

**ఎల్బీ నగర్ ,విశాలభారతి:**



సినీ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య కు మహాత్మా గాంధీ స్మారక పురస్కారం అందుకున్న సందర్భంగా నాగోల్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించిన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య ప్రయోగశిలి విలక్షణ దర్శకుడు డాక్టర్ పి సి ఆదిత్యను మరో అత్యున్నత పురస్కారం వరించింది. భువనేశ్వర్ ఒడిస్సా కు చెందిన ప్రముఖ సేవా సంస్కృతిక సంస్థ ఫేమస్ పీపుల్ ఇండియా వారు దర్శకుడు పిసి ఆదిత్యను ప్రముఖ వ్యక్తిగా గుర్తించి మహాత్మా గాంధీ స్మారక విశిష్ట వ్యక్తిగా అవార్డును ప్రకటించారు. అని ఈ విశిష్ట పురస్కారాన్ని ఆదిత్య సత్కరించి మహాత్మా గాంధీ స్మారక పురస్కారం అందజేసి అభినందించారు. గత 30 ఏళ్లుగా సినీ రంగంలో ఎన్నో ప్రయోగాత్మక చిత్రాలు రూపొందించి ఎందరో నూతన కళాకారులను ప్రోత్సహిస్తున్నటువంటి ఆదిత్య సినీ రంగానికి మరిన్ని సేవలు అందించి ఎన్నో అవార్డులు అందుకోవాలని అన్నారు. ఈ విశిష్ట పురస్కారం అందుకున్న ఆదిత్య స్పందిస్తూ నా ఆ విశ్రాంతి సినీ ప్రయాణంలో మరి కొంతమంది నూతనటీనటుల్ని సాంకేతిక నిపుణులను ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు.

## కేరళ సంఘం అధ్వర్యంలో అట్టుకల్ పొంగల్ వేడుకలు

**పటాన్ చెరు,విశాలభారతి:**



భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో కేరళ సంఘం ఆధ్వర్యంలో "అట్టుకల్ పొంగల్" వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రతి ఏడాది మార్చి నెలలో జరిగే ఈ పండుగ నాడు మహిళలు అక్కిడికి చేరుకొని, అమ్మవారికి పొంగలి నైవేద్యం సమర్పిస్తారని తెలిపారు. కేరళలోనే ఉత్సవం అయినప్పటికీ స్థానికంగా జరుపుకోవడం చాల సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిన్ను, అనిల్, అనీష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిసార్టులకు.. అధికారుల అండదండలు

- అక్రమ నిర్మాణాలపై "విశాల భారతి" స్పెషల్ స్టోరీ.
- పల్లెల్లో ,మున్సిపాలిటీల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు
- * ధనార్జనే ధ్యేయంగా రిసార్టుల నిర్మాణం
- ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్న అధికారగణం

**ఇబ్రహీంపట్నం, విశాల భారతి**



పల్లెల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చకుండా అక్రమ రిసార్ట్ నిర్మాణాలకు తెర తీస్తున్నారు. హెచ్ఎండీఏ నుంచి గానీ గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై "విశాల భారతి" స్పెషల్ స్టోరీ. ఈ అక్రమ నిర్మాణదారులకు , ప్రజాప్రతినిధులు మధ్య వర్తిత్వం వహిస్తుండడం విశేషం. గ్రామ పంచాయతీ కార్యదర్శులు , మున్సిపల్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. ఈ అక్రమ రిసార్ట్ లపై తమకు ఏది పట్టనట్టు వ్యవహరిస్తుండటం అధికారులకు , ఆ యజమానులకు మధ్య జరిగిన చీకటి ఒప్పందం అయి ఉండొచ్చని ప్రజలు భావిస్తున్నారు.

**అనుమతులు లేకుండా రిసార్ట్...**

ఆదిభట్ల,ఇబ్రహీంపట్నం ,యాచారం , అబ్దుల్లాపూర్మెట్ అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ గా మారింది. ఎలాంటి అనుమతి లేకుండా పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణం చేపడుతున్న అధికార యంత్రాంగం పట్టనట్లు వ్యవహరిస్తోంది. దాదాపు అన్ని రెండు ఎకరాలకు పైగా విస్తీర్ణంలో భారీ నిర్మాణాలు కొనసాగుతున్న గ్రామ పంచాయతీ, మున్సిపల్ అధికారుకు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ ఏరియాల్లో అక్రమంగా మినీ రిసార్ట్ మరియు ఫార్మ్ హౌస్ పేరిట నిర్మాణాలు జరుగుతున్నాయి. ఓ మినీ ఫంక్షన్ హాల్ తో పాటు స్విమ్మింగ్ పూల్ ను కూడా అక్రమ నిర్మాణ దారులకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిర్మాణానికి హెచ్ఎండీఏ తో పాటు గ్రామ పంచాయతీ నుంచి కూడా ఎలాంటి అనుమతులు తీసుకోలేదని అధికార యంత్రాంగం చెబుతోంది.అక్రమ నిర్మాణాన్ని అడ్డుకుందామంటే కొంతమంది నాయకులు ఒత్తిళ్లు చేస్తున్నారని వారు వాపోతున్నారు.

### ప్రజాప్రతినిధుల అండతో..

అక్రమ నిర్మాణ దారులకు అధికార ప్రజాప్రతినిధులు అండగా నిలుస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలకు స్థానిక ప్రజాప్రతినిధులు బేరసారాలు మాట్లాడుకుని ప్రోత్సహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన నిధులను దారిమళ్లీస్తున్నారు. చోట మోట లీడర్ల ఒత్తిళ్లకు తలొగ్గి అధికార యంత్రాంగం చూసిచూడనట్లు వ్యవహరిస్తుందని గ్రామస్తులు , మున్సిపల్ ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా ఈ అక్రమ నిర్మాణం ఇప్పటికైనా ఈ అక్రమ నిర్మాణాలపై జిల్లా ఉన్నతాధికారులు ఏ చర్యలు తీసుకుంటారో ..వేచి చూద్దాం

### రిసార్ట్ లో ఒక్కరోజు ఫంక్షన్ రూ.18 వేలకు పైనే ...

ధనార్జనే ధ్యేయంగా రిసార్ట్ లలో ఏదైనా చిన్న పార్టీ చేసుకున్న దాదాపు రూ. 18 వేలకు పైగానే ఉంటుందని సమాచారం. వారాంతపు సెలవుల్లో ఇక రూ. 25 వేలకు పై మాటే. అక్రమ రిసార్ట్ల వల్ల మున్సిపల్, గ్రామ పంచాయతీ ఆదాయానికి గండి పడుతున్న చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుండడం దేనికోసం అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.



# డివిజన్ అభివృద్ధికి నిధులివ్వండి.. సహకరించండి

- రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్

**పటాన్ చెరు,విశాలభారతి:**



రామచంద్రపురం డివిజన్ అభివృద్ధికి నిధులు ఇచ్చి మరింత అభివృద్ధికి సహకరించాలని కార్పొరేటర్ బురుగడ్డ పుష్ప నగేష్ జిహెచ్ఎంసి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని కోరారు. స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికయిన సందర్భంగా మొదటి సారి గురువారం గచ్చిబౌలిలో ఉన్న వెస్ట్ జోన్ జోనల్ కార్యాలయంలో కమిషనర్ ఉపేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రామచంద్రాపురం డివిజన్ అభివృద్ధి సహకరించి, డివిజన్లో ఉన్న ప్రధాన సమస్యలన్నీ పరిష్కారానికి నిధులు సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ లో ఉన్న మీట్ మార్కెట్, ఫంక్షన్ హాల్, రాయసముద్రం చెరువు అభివృద్ధి గురించి ప్రధానంగా స్టాండింగ్ కమిటీ సమావేశంలో చర్చించి నిధులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తారని కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు.



# మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నాచారం,విశాలభారతి:**

శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నాచారం డివిజన్ పరిధిలోని రామ్ నగర్ లో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో హోలీ వేడుకలు

- అంబరాన్ని అంటిన సంబురాలు.

**విశాలభారతి, ఓయూ:**



స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో హోలీ పండుగను గురువారం భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ,అధ్యాపకులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని రంగులతో సందడి చేశారు. ఈ సందర్భంగా, కళాశాల ప్రాంగణం కాంతిమంతంగా మారింది. అందరూ పరస్పరం రంగులు చల్లుకుని, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సత్యప్రసాద్ లంక మాట్లాడుతూ. "హోలీ పండుగ ప్రేమ, స్నేహం, సామరస్యానికి ప్రతీక అని చెప్పారు. ఈ పండుగను మన సంస్కృతికి తగ్గట్లుగా ఆనందంగా జరుపుకోవడం అభినందనీయం," అని అన్నారు.హోలీ పండుగ సందర్భంగా నిర్వహించే హోళికా దహనం అనేది ఎల్లప్పుడూ చెడుపై మంచి విజయం సాధిస్తుందనేందుకు చిహ్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ కే కృష్ణారావు, డైరెక్టర్స్ మరియు మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి , ఆర్ ప్రదీప్ రెడ్డి , డీన్ ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు , డైరెక్టర్ డా. వి అనురాధ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ.రమేష్ వైస్ ప్రిన్సిపల్ డా.రమణ మూర్తి,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**ఉప్పల్, విశాలభారతి :**

ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను మర్యాద పూర్వకంగా ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కలిశారు. పరిధిలోని పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తూ అవి పెండింగ్ లో ఉన్న సమస్యల వారి పరిష్కార కొరకు నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, గీత ప్రవీణ్ ముదిరాజ్, శిరీష సోమ శేఖర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.





## మరో డిఫరెంట్ కథతో..!

కోలీవుడ్ యువ హీరోల్లో ప్రదీప్ రంగనాథ్ తన సినిమాలతో అదరగొడుతున్నాడు. అంతకుముందు డైరెక్టర్ గా సత్తా చాటిన అతను లవ్ టుడేతో హీరోగా మారి సూపర్ హిట్ కొట్టాడు. లవ్ టుడే సినిమాను యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా తీర్చిదిద్దిన ప్రదీప్ రంగనాథ్ ఆ సినిమాలో హీరోగా అటిస్తూ డైరెక్ట్ చేసి అదరగొట్టాడు. ఐతే ఆ సినిమా తర్వాత ఈమధ్యనే డ్రాగన్ అంటూ మరో సూపర్ హిట్ అందుకున్నాడు ప్రదీప్ రంగనాథ్. అశ్వత్ మారిముత్తు డైరెక్షన్ లో తెరకెక్కిన డ్రాగన్ సినిమా తమిళ్ లోనే కాదు తెలుగులో కూడా సూపర్ హిట్ అందుకుంది. లవ్ టుడే, డ్రాగన్ రెండు సినిమాలతో తెలుగు ఆడియన్స్ కు దగ్గరయ్యాడు ప్రదీప్ రంగనాథ్. అంతేకాదు అతని సినిమాలంటే చాలు యూత్ ఆడియన్స్ ని పక్కా ఎంటర్టైన్ చేస్తాయని ఫిక్స్ అయ్యారు. ఐతే ప్రదీప్ రంగనాథ్ నెక్స్ట్ సినిమా L.I.K సినిమా చేస్తున్నాడు. లవ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ అనే టైటిల్ తో ఇది వస్తుంది. ఈ సినిమాను విఘ్నేష్ శివన్ డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమా కథ కూడా డిఫరెంట్ గా ఉంటుందని టాక్. ప్రదీప్ రంగనాథ్ మరో యూత్ ఫుల్ కథతో వస్తున్నాడని తెలుస్తుంది. లీక్ అయిన దాని బట్టి చూస్తే ఎల్.ఐ.కె సినిమా తండ్రి కొడులు ఇద్దరు కూడా ఒకే అమ్మాయిలో ప్రేమలో పడతారట. వినడానికి కాస్త విచిత్రంగా ఉన్నా ఈ కథతోనే ఎల్.ఐ.కె సినిమా వస్తుందని తెలుస్తుంది. ఈ కథనే విఘ్నేష్ శివన్ చాలా ఎంటర్టైనింగ్ గా తెరకెక్కుస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాలో కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తుంది. ప్రదీప్ రంగనాథన్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు మంచి వెయిట్ ఉంటుంది. సో L.I.K సినిమాతో కృతి శెట్టికి కూడా మంచి క్రేజ్ ఏర్పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. ఈ సినిమాలో ఎస్.జె సూర్య ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తున్నట్టు తెలుస్తుంది. సినిమాకు అనిరుద్ రవిచంద్రన్ మ్యూజిక్ అందిస్తున్నారు. L.I.K సినిమా కూడా హిట్ పడితే మాత్రం ప్రదీప్ రంగనాథ్ ని ఆపడం ఎవరి వల్లా కాదని చెప్పొచ్చు.

## కాఫీ విత్ క్యూట్ నభా



పదేళ్ల క్రితం కన్నడ సినిమాలతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నభా నటేష్ తెలుగులో 2018లో నన్ను దోచుకుందువటే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. సుధీర్ బాబు హీరోగా నటించిన ఆ సినిమా కమర్షియల్‌గా అంతంత మాత్రమే ఆడినా నభా నటేష్‌కి మాత్రం మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. పక్కింటి అమ్మాయి అనే తరహాలో నటించడంతో పాటు, కొన్ని సీన్స్‌లో ఇలాంటి అమ్మాయిలు కావాలి, ఈతరం అబ్బాయిలకు ఇలాంటి అమ్మాయిలు అయితేనే బాగుంటుంది అనిపించేలా నటించింది. తెలుగులో ఆ సినిమాతో గుర్తింపు సొంతం చేసుకున్న నభా నటేష్ తక్కువ సమయంలోనే డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దృష్టిలో పడటంతో పెద్ద ఆఫర్ దక్కింది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్‌లో ఒక హీరోయిన్‌గా నభా నటేష్ నటించిన విషయం తెల్సిందే. తక్కువ సమయంలోనే ఈమెకి టాలీవుడ్‌లో పాపులారిటీ దక్కడంతో ఎక్కువ సినిమాలు చేసే అవకాశం దక్కించుకుంది. అయితే కరోనా కారణంగా ఈమె ఆ మధ్య కాస్త స్లో అయి తిరిగి పుంజుకుంది. గత ఏడాది డార్లింగ్ అనే వెబ్ మూవీలో నటించడం ద్వారా నటిగా మరోసారి తన ప్రతిభను చూపించే అవకాశం దక్కించుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు నటన ప్రతిభ ఉండటం వల్ల నభా నటేష్ హీరోయిన్‌గా మంచి భవిష్యత్తు ఉందని అంటారు. లక్ కలిసి రాకపోవడంతో ఎక్కువ సినిమాలు చేయలేక పోయినా ఇలాంటి అందమైన క్యూట్ ఫోటోలను షేర్ చేసినప్పుడు తప్పకుండా నభా నటేష్ ముందు ముందు అయినా స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలుగుతుందని, తప్పకుండా మంచి ఆఫర్లు వస్తాయని అంతా అంటూ ఉంటారు. తాజాగా ఈమె కాఫీ టేబుల్ పై పెట్టుకుని క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. కాఫీ విత్ క్యూట్ నభా అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత క్యూట్ ముద్దుగుమ్మ ఖాళీ లేకుండా సినిమాలు చేయాలి. కానీ ఈమె మాత్రం అంత బిజీగా కనిపించడం లేదని కొందరు అంటున్నారు.



## ఐకాన్‌గా ప్రణీత

2010లో దర్శన్ హీరోగా నటించిన 'పోర్కి' అనే కన్న సినిమాలో ప్రణీత సుభాష్ హీరోయిన్‌గా నటించి ఇండస్ట్రీకి పరిచయం అయింది. ఆ సినిమాతో కన్నడంలో మంచి గుర్తింపు దక్కించుకుంది. ఆ వెంటనే తెలుగులో ఎమ్ పిల్లో ఎమ్ పిల్లాడో సినిమాలో నటించింది. ఆ సినిమా కమర్షియల్‌గా నిరాశ పరచినా ప్రణీతకు అవకాశాలు ఇవ్వచ్చు అన్నట్లుగా టాక్ సొంతం చేసుకుంది. అందుకే సిద్దార్థ్‌కి జోడీగా బావా సినిమాలో నటించే అవకాశం సొంతం అయింది. ఆ సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్న ప్రణీతకు బావా తీవ్రంగా నిరాశ మిగిల్చింది. అయినా కూడా ఇండస్ట్రీలో ప్రణీతకి ఆఫర్లు రావడం కొనసాగింది. కన్నడ సినిమాలతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ప్రణీత సుభాష్ ఆ తర్వాత తెలుగు, తమిళం, హిందీ, మలయాళం భాషల్లోనూ సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా 15 ఏళ్లు అవుతుంది. అయినా ఇప్పటి వరకు సినిమాల్లో కొనసాగుతూనే వచ్చింది. పెళ్లి చేసుకుని ఇద్దరు పిల్లలకు తల్లి అయిన తర్వాత కూడా ప్రణీత స్టైల్ ఐకాన్‌గా నిలుస్తున్న కారణంగా ఇండస్ట్రీలో వరుస ఆఫర్లు దక్కించుకుంటూనే ఉంది. సాధారణంగా సౌత్ హీరోయిన్స్ కొందరు పెళ్లి తర్వాత ఇండస్ట్రీ నుంచి దూరం కావాలని అనుకుంటారు. కానీ ప్రణీత మాత్రం గత ఏడాది కూడా ఈమె నటించింది. గత సంవత్సం ఈమె నటించిన రెండు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. గర్భంతో ఉన్న సమయంలోనూ ప్రణీత కెమెరా ముందుకు వచ్చిందని కన్నడ సినీ వర్గాల వారు అంటూ ఉంటారు. ఆ విషయం పక్కన పెడితే కన్నడ సినిమా ఇండస్ట్రీలో నటిగానే కాకుండా ప్రణీతకు ఒక మనిషిగా మంచి పేరు ఉంది. కరోనా సమయంలో ఎంతో మంది ఆకలి తీర్చిందని ఆమెను ఇప్పటికీ చాలా మంది అభినందిస్తూ ఉంటారు. అలాంటి మంచి మనసున్న ప్రణీత తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలు ఆమె అందంను చూపించకనే చూపిస్తున్నాయి. బ్లాక్ షర్ట్ ధరించి, స్టైలిష్ లుక్‌లో యాక్ససిరీస్‌ను ధరించిన ప్రణీత చూపు తిప్పనివ్వడం లేదు. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.పెళ్లి చేసుకుని, తల్లి అయిన తర్వాత ఫ్యాషన్‌పై, స్టైలింగ్‌పై పెద్దగా ఆసక్తి ఉండదు. కానీ ప్రణీత మాత్రం రెగ్యులర్‌గా ఎంతో మందికి ఆదర్శంగా నిలవడం కోసం ఫ్యాషన్‌గా కనిపిస్తూ స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకుంటుంది. స్టైల్ ఐకాన్ అని పిలిపించుకునే ప్రణీత మరోసారి తన సింపుల్ అండ్ స్వీట్ పిక్స్‌తో నెటిజన్స్ మతి పోగొడుతుంది. స్కిన్ షో చేయకుండా ఇంత స్టైలిష్‌గా అందంగా హీరోయిన్స్ కనిపించవచ్చు అని ప్రణీతను చూస్తూ ఉంటే అర్థం అవుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.